వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 01, మార్చి 2024
16 పేజీలు

# నీటిఎద్దడి లేకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



*మహబూబాబాద్, ప్రభాతవార్త*

రానున్న వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి లేకుండా ముందస్థు ప్రణాళిక రూపొందించాలని

16లో...

# పది పరీక్షలలో ఉత్తమ ఫలితాలు.. సాధించాలి

వివరాలు 8 లో..

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**



*గణపురం, ప్రభాతవార్త*

ఎప్పుడు విధుల నిర్వహణలో ఎంతో బిజీగా ఉండే జిల్లా కలెక్టర్ ఉపాధ్యా యుడిగా మారారు. విద్యార్థులకు పాఠాలు బోధించి సమస్యలను నివృత్తి చేసి పరీక్షలంటే బయపడొద్దని, బాగా వ్రాయాలని విద్యార్థిలకు మనో ధైర్యాన్ని నింపారు. వివరాల్లోకి వెళితే గురువారం గణపురం మండల కేంద్రం లోని కస్తూరిభా గాంధీ పాఠశాలను

# తెలంగాణలో కొలువుల.... జాతర

వివరాలు 2 లో..






**-మెగా డీఎస్సీని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి**

**-హర్షం వ్యక్తం చేస్తున్న డిఎస్సి అభ్యర్థులు**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మెగా డీఎస్సీని ఎట్టకేలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉపాధ్యా యుల పోస్టుల భర్తీకోసం నోటిఫికేషన్‌ను గురువారం విడుదల చేశారు. దీంతో తెలంగాణలో కొలువుల జాతర ప్రారంభమైందని డీఎస్సి అభ్యర్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రతి సంవత్సరం మెగా డీఎస్సీని ప్రకటించి డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగేలా ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేశారు. బిఆర్ఎస్ పాలనలో ఇప్పటి వరకు ఇగ వచ్చే అగవచ్చే అని నిరుద్యోగులు ఉపాధ్యాయుల కోసం ఎదురుచూసి ఎదురుచూసి నిరాశపాల య్యారు. అతి తక్కువ వేతనాలు ఉన్న గురుకులాల నోటిఫికేషన్లు విడుదల చేసి కాంట్రాక్టు పద్దతితో పోస్టులను భర్తీ చేయడంతో ఏళ్ల తరబడి ఉపాధ్యా యుల పోస్టుల కోసం కోచింగ్‌లు తీసుకొని టెట్ రాసి ఉత్తీర్ణులై డీఎస్సీ కోసం కండ్లు కాయలు కాసేలా నిరుద్యోగ యువత పది సంవత్సరాలు వేచి చూసినప్పటికి మాజీ సీఎం కేసిఆర్ మాత్రం న్యాయం చేయలేదనే ఆరోపణలు ఎదుర్కొన్నారు. తెలంగాణ వస్తే కొలువులు వస్తాయని 1200 మంది విద్యార్థులు తెలంగాణ కోసం కొట్లాడి ఆత్మబలిదానాలు చేసుకున్న విషయం తెలిసిందే. విద్యార్థుల

# గెలుపే... లక్ష్యం



2 పేజీలో

**లోక్‌సభ ఎన్నికలకు కసరత్తు**
**గెలుపు వ్యూహాలను రచిస్తున్న ప్రధాన పార్టీలు**
**ఆశవాహుల్లో మొదలైన హడావుడి**
**గాడ్‌ఫాదర్లతో ముమ్మర ప్రయత్నాలు**
**వరంగల్, మహబూబాబాద్ స్థానాలకు దీటైన అభ్యర్థుల వేటలో పార్టీలు**

*ప్రభాతవార్త, వరంగల్ :*

లోక్‌సభ ఎన్నికలకు ఉమ్మడి జిల్లాలోని ప్రధాన పార్టీలు కసరత్తు ప్రారంభించాయి. త్వరలో సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూల్ వెలువడుతుందన్న అంచనాల నేపథ్యంలో గెలుపు గుర్రాలను ఎంపిక చేసే పనిలో ప్రధాన పార్టీల నేతలు సన్నద్ధమవుతున్నారు. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు గెలుపు వ్యూహాలను రచిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలోని వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకునేందుకు ఇప్పటికే క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహిస్తున్నారు. షెడ్యూల్ వెలువడడానికి ముందే అభ్యర్థులను ఎంపిక చేసేలా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. అయితే ఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్దీ ప్రధాన రాజకీయ పార్టీలోని ఆశవహులో హడావుడి మొదలైంది.

**కొత్త అభ్యర్థుల వేటలో బీఆర్ఎస్..**

**ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధితో రెండు లోక్‌సభ స్థానాలు ఉండగా వరంగల్ నియోజకవర్గం ఎస్సీలకు, మానుకోట నియోజవర్గం ఎస్టీలకు రిజర్వ్ చేయబడింది. ఈ రెండు స్థానాలను గత ఎన్నికల్లో బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. వరంగల్ నుంచి పసునూరి దయాకర్, మానుకోట నుంచి మాలోతు కవిత విజయం సాధించింది. అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసిన బీఆర్ఎస్ ఈ ఎన్నికలపై ఆచీతూచి అడుగులు వేస్తుంది. తిరిగి ఈ రెండు సిట్టింగ్ స్థానాలను కైసవం చేసుకునేందుకు అధిష్ఠానం ఇప్పటికే గ్రౌండ్ వర్క్ స్టార్ట్ చేసింది.**

# ప్రపంచానికి అద్దం పడుతున్న మహాజాతర జ్ఞాపకాలు



వివరాలు 2 లో..

**-సమ్మక్క సారలమ్మ దేవతల కొలువే కోట్లాది మంది భక్తులకు ఇలవేల్పులు**
**-తిరుగుపండుగను నిర్వహించడం తీపి జ్ఞాపకాలను నెమరవేయడం**
**-దేవతలకు బంగారం చీరె సారె మొక్కుబడులుగా సమర్పణ**
**-రాష్ట్ర శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

*మేడారం, ప్రభాతవార్త :*

దేశవ్యాప్తంగా కాకుండా ప్రపంచానికే చాటిచెప్పే విధంగా మహాజాతర అద్దం పడుతుంది. తెలంగాణ, ఆంధ్ర ప్రాంతం పొరుగు రాష్ట్రాలు ఇవే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా మేడారం మహాజాతర కళ్ళెదుటనే కనిపిస్తుందని రాష్ట్ర శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ మంత్రి సీతక్క అన్నారు. మేడారాన్ని సందర్శించి అమ్మవార్లను దర్శించుకున్నారు. చీర సారెలు సమర్పించి మొక్కులు చెల్లించారు. అనంతరం విలేకర్లతో

# గెలుపే లక్ష్యం

మొదటి పేజి తరువాయి :

ఇప్పటికే సిట్టింగ్ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, శంకర్‌నాయక్, మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్, కేయూ చెందిన పలువురు ఉద్యమ నాయకులు బీఆర్ఎస్ ఎంపీ టికెట్ కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్‌లపై వ్యతిరేకత ఏర్పడడంతో ఘోర ఓటమి చవిచూసిన బీఆర్ఎస్ ఎట్టి పరిస్థితిలో లోక్‌సభలో ఎన్నికల్లో కొత్త అభ్యర్థులను ఎంపిక చేసే ప్రయత్నంలో ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులుగా ఎవరెవరు బరిలోకి దిగుతారన్న దానిపై అంచనాకు రాగానే, అందుకు తగ్గట్లుగా తమ అభ్యర్థులను ఎంపిక చేయాలని బీఆర్ఎస్ అధిష్ఠానం భావిస్తోందని తెలిసింది.

**కాంగ్రెస్‌లో పోటాపోటీ..**

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ సత్తా చాటి 12 స్థానాలకు గాను 10 స్థానాల్లో విజయం సాధించింది. మంచి ఊపు మీద ఉన్న కాంగ్రెస్ ఈ సారీ ఎట్టి పరిస్థితులో ఎంపీ సీటు గెలువాలని గ్రౌండ్ వర్క్ స్టార్ట్ చేసింది. ఇందులో భాగంగా వరంగల్ లోకసభ కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా మంత్రి కొండా సురేఖ కూడా నియమించింది. కాంగ్రెస్ టికెట్ కోసం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్ట్రార్‌గా పని చేస్తున్న హరకోట్ల రవి, పలువురు పోలీసు అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. అలాగే గత లోకసభ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన దొమ్మాటి సాంబయ్య, ఇటీవల స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓటమి చెందిన సింగపురం ఇందిర, యువనేతలు పెరుమాండ్ల రామకృష్ణ, పరమ్‌జ్యోతి, భారతి టికెట్ కోసం తమ గాడ్‌ఫాదర్లతో ముమ్మర ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే ఏఐసీసీ ప్రతినిధులు రంగంలోకి దిగి అభ్యర్థుల ఎంపిక వేటలో ఉన్నట్లు సమాచారం.

**బీజేపీ అభ్యర్థిపై కసరత్తు..**

ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రధాని మోదీ ఇటీవల హైదరాబాద్ పరేడ్‌గ్రౌండ్స్ వేదికగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మాదిగ ఓటు బ్యాంక్‌ను ఎక్కువ శాతం కైవసం చేసుకునే దిశగా బీజేపీ పావులు కదుపుతుంది. ఈ క్రమంలో మంద కృష్ణ మాదిగను వరంగల్ లోక్‌సభ ఎన్నికల బరిలోకి దించితే మాదిగల ఓట్లు తమకే పడుతాయన్న నమ్మకం బీజేపీ నేతలు ఉన్నారు. అలాగే బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉన్న రిటైర్డ్ డీజీపీ కృష్ణప్రసాద్‌ను వరంగల్ ఎంపీ స్థానం నుంచి బరిలో దింపేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. కృష్ణ ప్రసాద్‌కు వరంగల్‌తో ఆత్మీయత పెనవేసుకుంది. ఆయల వరంగల్ నిట్‌లో బీటెక్ చదవారు. అలాగే వరంగల్‌లో డీఐజీగా విధులు నిర్వర్తించినప్పుడు ఆయనకు ఇక్కడి ప్రజలతో ప్రత్యేక అనుబంధం ఏర్పడింది. ఈ క్రమంలో బీజేపీ ఎంపీగా ఎంపిక చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అలాగే ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఓడిపోయిన వ్యక్తి ఇప్పటికే జాతీయ నాయకులతో టచ్‌లో ఉండి బీజేపీ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకునేందుకు ప్రధాన పార్టీలు ఇప్పటికే క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించి అభ్యర్థుల ఎంపికకు గ్రౌండ్ వర్క్ స్టార్ట్ చేసింది.

# తెలంగాణలో కొలువుల జాతర

మొదటి పేజి తరువాయి :




కోసం కొట్లాడి ఆత్మబలిదానాలు చేసుకున్న విషయం తెలిసిందే. విద్యార్థుల ఆత్మబలిదానాలతో సబ్బండ వర్గాలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కొలువులు రాకపోగా ఉద్యోగాల కోసం ఎదురుచూసి వయోపరిమితి దాటి ఉన్నత చదువులు చదివిన డీఎస్సీ విద్యార్థులు తెలంగాణలో దినసరి కూలీలుగా మారి, మరికొందరు ఉద్యోగాలు రాక జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కోకొల్లలు, కాగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మెగా డీఎస్సి ని ప్రకటిస్తామని ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులకు హామి ఇచ్చిన విషయం తెలిసిందే. అన్నట్లుగానే తెలంగాణలో హస్తం పార్టీ గెలుపొందడం మాటతప్పని సీఎంగా నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలాగానే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మెగా డీఎస్సి ని ప్రకటించడం పట్ల డీఎస్సీ అభ్యర్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా డీఎస్సీ లో కొలువు సంపాదించి తమ కుటుంబాలను పోషించుకుంటామని ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న డీఎస్సీ అభ్యర్థులు ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నారు.

# ప్రపంచానికి అద్దం పడుతున్న మహాజాతర జ్ఞాపకాలు

మొదటి పేజి తరువాయి :

ప్రొఫెర్లు, మేధావులు, పొరుగు దేశాలకు చెందిన వారు వేలాదిమంది రావడం విశేషంగా ఉందన్నారు. అంతేకాకుండా ఈ సారి జాతర ప్రభావానికి రెండు, మూడు రోజుల మొదటి నుండి హెలికాప్టర్ రావడం మొదలైందని అన్నారు. ములుగు అక్కడి నుండి హన్మకొండకు సెటిల్ సర్వీసులను నడిపింది. అమ్మవార్ల సేవలో అందరూ ఉన్నట్లు ఉంది. ఈ సారి భక్తులకు మరుపురాని విధంగా జ్ఞాపకాలు ఉన్నాయి. ప్రపంచ దేశాలన్ని మేడారంవైపే చూశాయి. అతిశయోక్తి కాదని, పలువురు అంటున్నారు. హుండీలలో బంగారంతో పాటు బంగారు ఆభరణాలు, విదేశీ కరెన్సీ నోట్లు కట్టలు, కట్టలు వేయడం చూస్తుంటే ప్రపంచ వ్యాప్తంగా మేడారం ప్రచారం జరిగిందని పిస్తుందని అన్నారు. సమ్మక్క సారలమ్మ దేవతలు ప్రతి ఇంట్లో ఇలవేల్పుగా ఆ ఇంటి సభ్యులకు కొలువులో ఉంటారని అన్నారు. అందుకనే మహాజాతరకు ముందుగానే 15 రోజులలో మేడారాన్ని సందర్శించాం. మొక్కులు తీర్చుకుని వెళ్లడం చేస్తున్నారు. వాహనాలలో వచ్చి వెళ్తే



అడవిలోనే వాహనాలను నిలుపుకుని వంట వార్పు చేసి అక్కడనే దేవతలకు మొక్కులు సమ ర్పించు కుంటున్నారు. తిరుగు వారం నిర్వహించడం తీపి జ్ఞాపకం, తిరుగు పండు గను నిర్వహించడం అందరూ భక్తులలో తీపి జ్ఞాపకాలను మిగులుతున్నాయని అన్నారు. గతంలో ఎన్ని జాతరలను ప్రజలందరూ వచ్చారు కానీ, ఆ సారి జరిగిన జాతరకు ఆడంబరంగా జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రజలు తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజలు దేశ, విదేశాల వాళ్ళు జాతరకు వచ్చి ఉల్లాసంగా ఆ మూడు రోజులు జాతరలో విహరించారు. ఎంతో అనుభూతిని పొందారని అన్నారు. జంపన్నవాగులో కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు చేయడం చూసి వాళ్ళ సంబురాలను అంబురాన్నంటాయని అన్నారు. జంపన్నవాగు నల్లాల కింద చల్లాటి నీళ్ళతో స్నానాలు చేసి సంబురపడ్డారు. కానీ ఈ సారి సౌకర్యాలు బాగా ఉండడంతో ఉదయం వచ్చి దర్శనం చేసుకుని సాయంత్రం వెళ్తున్నారు.



**-దేవతల తీపి గుర్తులు మూడు పండుగలు**

సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు, దేవతల పండుగను మూడు దఫాలుగా నిర్వహిస్తుంటారు. మహాజాతర వారానికి తిరుగు పండుగను ఆ తరువాత నెలకు మినీ మేడారం, ఉంటుందని అన్నారు. ఈ విధంగా పూజారులు పండుగలను నిర్వహించి గొప్ప అనుభూతిని ఇస్తుందన్నారు. మళ్లీ రెండేండ్లకు మహాజాతరకు దేవతలు గుర్తుకు వస్తారు. ప్రతి కుటుంబం మొక్కులు మొక్కుకుని దేవతలకు అడుగడుగునా గుర్తిండి పోతారు. మంత్రి సీతక్క వెంట జిల్లా నాయకులు ఎండీ ముజాఫర్ హుస్సేన్, ఇర్సవడ్ల వెంకన్న, తిరుపతిరెడ్డి, పీరీల వెంకన్న, జాలపు అనంతరెడ్డి, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ ఆరెం లచ్చుపటేల్, ములుగు డీఎస్పీ రవీందర్ తదితరులు ఉన్నారు.

**-అధికారుల సేవలు, పారిశుద్ధ్యం, వైద్య సేవలు అభినందనీయం**

మేడారం జాతరలో అధికారులు, గ్రామపంచాయతీ కార్మికులు, వైద్యాధికారులు సేవలందించడం అభినందనీయంగా ఉందని ములుగు డీఎస్పీ రవీందర్ అన్నారు. గురువారం సీతక్క వెంట మేడారాన్ని సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. 12 శాఖలకు చెందిన అధికారులు అలసట చెందకుండా సేవలు చేశారని, అదేవిధంగా గ్రామ పంచాయతీ అధికారులు, జిల్లా డీపీవో వెంకయ్య, డీఎల్‌పీవోలు స్వరూ పరాణి, శ్రీనివాస్, శ్రీధర్‌రావు, రమణాచారి, మరికొందరు పంచాయతీ సెక్రటరిలు, కొర్నిబెల్లి సతీష్‌కుమార్, భాగ్యశ్రీ, ధర్మేందర్, మధుచందర్, శ్రావణ్‌కుమార్, చందులాల్, రవీందర్, భూక్యా రమేష్‌కుమార్, ఈ స్థానిక మండలాలే కాకుండా పొరుగు మండలాల నుండి వచ్చిన వాళ్ళు కూడా సేవలు చేయడం పారిశుద్ధ్యాన్ని లేకుండా మేడారాన్ని పరిశుభ్రంగా ఉంచడం, గ్రామపంచాయతీ కూలీలతో సేవలు చేయించడం ఎంత గొప్ప విషయమని అన్నారు.

# తల్లులకు మొక్కులు, భక్తిభావంలో పూజారులు

**-తిరుగువారం పండుగ బుధ, గురు రోజుల్లో నిర్వహించిన పూజారులు**

**-మేడారం, కన్నెపెల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

**-పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు ఇంటి నుండి తల్లులకు పట్టువస్త్రసాలు సమర్పణ**

**-కొలువుదీరిన సమ్మక్క, సారలమ్మ, పగిదిద్దరాజు, గోవిందరాజులు**

**-వచ్చే మేడారం మినీ జాతరకు వస్తామని పూజార్లు మొక్కులు**

మేడారం, ప్రభాతవార్త :



లక్షలాది మంది భక్తులకు కోరిన కోరికలు తీర్చే మహాతల్లులకు పూజార్లంతా తిరుగుపండుగను జరుపుకుని మొక్కులు సమర్పించారు. అదేవిధంగా తల్లుల భక్తిభావంలో తిరుగువారం పండుగ రోజున పూజార్లు నిమగ్నం అయ్యారు. మేడారంలోని సమ్మక్క గుడిలో తిరుగు పండుగ పూజలు నిర్వహించారు. సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన మునేందర్ ఇంటి నుండి ఆడబిడ్డలు పసుపు, కుంకుమలు నూతన వస్త్రాలను మంగళహారుతులతో పయనమై డోలు వాయిద్యాలతో ఆలయానికి చేరుకున్నారు. ఆలయం లోపల దేవుని ప్రతిమపై పసుపు, కుంకుమలు పెట్టి అలంకరించారు. అనంతరం ప్రధాన పూజారి జగ్గారావు ఇంటి నుండి ఏటపోతు తల్లులకు పట్టువస్త్రాలను తీసుకుని గుడికి చేరుకున్నారు. ఇతనే కాకుండా సమ్మక్క పూజార్లంతా వారి వారి ఇండ్ల నుండి సమ్మక్కతల్లికి బట్టలు, పసుపు కుంకుమలు మొక్కుబడులుగా తీసుకుని ఊరికి చేరుకున్నారు. సమ్మక్క ప్రధాని పూజారి కొక్కెర కృష్ణ, తన కుటుంబసభ్యులతో మొక్కులు అప్పగించారు. అంతేకాకుండా ముక్కెర రమేష్ తల్లులకు పట్టు వస్త్రాలు తీసుకుని గుడిలో పూజలు చేశారు. కొలువు దీరిన సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులకు తనివితీరా మొక్కులు చెల్లించారు. పూజార్లంతా గుడిలో వచ్చే మేడారం మినీ జాతరకు కలుస్తామని అప్పటి వరకు గిరిజనులందరికి, జాతరకు వచ్చిన కోట్లాది మంది భక్తులకు చల్లంగా చూడాలని మొక్కుకున్నారు.



# సికెఎం కళాశాలలో పరీక్షా కేంద్రం పరిశీలన

## జాయింట్ డైరెక్టర్ డాక్టర్ డి.సమ్మయ్య

పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

డా.బిఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ డిగ్రీ 5వ సెమిస్టర్ పరీక్షలు వరంగల్ దేశాయిపేట సికెంఎ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరగనున్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాన్ని యూనివర్శిటీ డైరెక్టర్ డాక్టర్ సమ్మయ్య గురువారం పరిశీలించారు. సికెఎం ప్రభుత్వ కళాశాల అభ్యాసకుల సహాయకేంద్రం కోఆర్డినేటర్ డా.ఏ.ధర్మారెడ్డి స్థానంలో నూతనంగా లైబ్రేరియన్ ఎస్.అనిల్ కుమార్ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.శశిధర్ నియమించి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధర్మారెడ్డి, మోహన్, కుమార్, కెప్టెన్ డాక్టర్ పి.సతీష్ కుమార్, రవి,రమేష్, టీచింగ్, నాన్‌టీజింగ్ స్టాఫ్ పలువురు అనిల్‌కుమార్‌ను అభినందించారు.



# ప్రధాని మోడితోనే దేశ సంపూర్ణ అభివృద్ధి



*నల్లబెల్లి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*

స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి కాంగ్రెస్ పాలనలో ప్రపంచ పటంలో మచ్చుగా కనబడిన భారతదేశం ప్రధాని పదవి చేపట్టిన మోడి ద్వారానే అగ్రదేశాల సరసన భారతదేశం నిలిచిందని మరోమారు మోడి ప్రధాని అయితేనే దేశం మరింత పురోగమిస్తుందని సిర్పూర్ శాసన సభ్యుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు పేర్కొన్నారు. గురువారం నల్లబెల్లి మండల కేంద్రానికి చేరుకున్న విజయ సంకల్ప యాత్రలో భాగంగా పార్టీ మండల అధ్యక్షుడు రేవూరి నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్నర్ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హరీష్‌బాబు మాట్లాడుతూ వందల సంవత్సరాల క్రితం భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను విధ్వంసం చేసిన కొంత మంది ముస్లింలకు మద్దతు పలికిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులు హిందు దేవాలయాల ధ్వంసంపై నోరు విప్పక పోవడం సిగ్గుచేటన్నారు. అయోధ్యలోని రామమందిరాన్ని నాటి ముస్లింలు, కూల్చివేయడాన్ని కొంత మంది ఇది అబద్ధమని ప్రగల్భాలు పలికారని దానిని ప్రపంచ పురావస్తు శాస్త్రవేత్తలు, దేశ పురావస్తు శాస్త్రవేత్తలు రామమందిరం నిజమే. దీనిని విధ్వంసం చేసిన మాట సైతం నిజమేనని గుర్తించి భారత అత్యున్నత న్యాయస్థానం ద్వారా రామమందిరాన్ని నిర్మించాలని ఆదేశించినప్పటికి ఈ దేశంలో పుట్టి దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాల్సిన కొంత మంది కుహన మేదావులు వ్యతిరేకించడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి భవ్య రామమందిరాన్ని అందరి సహకారంతో నిర్మించ తలపెట్టిన ప్రధాన మంత్రి నరేంద్రమోడి దేశ భవిష్యత్‌ను సైతం మార్చే యోదుడని ఆయన గుర్తు చేశారు. దేశం కాంగ్రెస్ నాయకులు, పాలకుల వల్ల 200 సంవత్సరాలు అభివృద్ధిలో వెనుకకు వెళ్లిందని ఇది గమణించిన భారత ప్రజలు నరేంద్రమోడి ద్వారానే దేశ పురోగతి ముందుకు సాగుతుందని గుర్తించారని ఆయన పేర్కొన్నారు. భవ్య రామమందిరం ఏవిధంగానైతే నిర్మించుకున్నామో దేశంలోని యువతకు ఉపాధి కల్పన, దేశాభివృద్ధి చెందాలంటే భారతీయ జత పార్టీతోనే సాధ్యమన్నారు. అనంతరం బస్టాండ్ కూడలిలో గల అంబేద్కర్, వివేకనందుని విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. వీరి వెంట యాత్ర ఇంచార్జి హన్మకొండ మాజీ శాసన సభ్యుడు మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, యాత్ర ప్రముక్, చాడా శ్రీనివాస్‌రెడ్డి, గంట రవికుమార్, సిరికొండ బలరామ్, రాజమౌళిగౌడ్, రఘునారెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు తడుక అశోక్‌గౌడ్, కృష్ణవేణి, అజ్మీర స్వరూప, దేవేందర్‌రెడ్డి, వెంకట రమణారెడ్డి, ఎడ్ల అశోక్‌రెడ్డి, తడుక వినయ్‌గౌడ్, విజయ్‌కుమార్, పాల్గొన్నారు.

## ఘనంగా తిరుగువారం సమ్మక్క సారలమ్మ జాతర

### -మొక్కులు సమర్పించుకున్న భక్తులు

*నల్లబెల్లి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*



తెలంగాణ జాతీయ పండుగ మేడారం సమ్మక్క- సారలమ్మ జాతర తిరువారం పండుగలో భాగంగా మండలంలోని నాగరాజుపల్లి శివారు మద్దిమేడారం జాతర గురువారం జరిగింది. జాతర పూజారులు దురిశెట్టి సమ్మయ్య- సమ్మక్క, నాగరాజు, హరికృష్ణ, సువర్ణలు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం బక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వన దేవతలైన సమ్మక్క- సారలమ్మలకు మొక్కులు సమర్పించుకున్నారు. జాతర ప్రాంగణంలోని సమ్మక్క-సారలమ్మలతో పాటు, జంపన్న పగిడిద్దరాజు, సౌడలమ్మ-వనం మైసమ్మ, నాగులమ్మ, గోవింద రాజులకు ప్రత్యేక పూజలు నిర్వహించి బెల్లం సమర్పించినట్లు జాతర పూజారులు పేర్కొన్నారు. జాతర చైర్మన్ గాదె సుదర్శన్‌రెడ్డి, పాలకమండలి సభ్యులు సమీప గ్రామాల భక్తులు, శివసత్తులు తదితరులు పాల్గొన్నారు.

## లోడి సంస్థ ఆధ్వర్యంలో కాలువ పూడికతీత

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*




మండలంలోని కోపాకుల చెరువు చివరి ఆయకట్టు పంట కాలువలకు పూర్తిగా పనులను గురువారం మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, మాజీ జడ్పిటిసి జున్నుతుల రామిరెడ్డిలు ప్రారంభించారు. లోడి సాంఘీక స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో చేపట్టిన పూడికతీత పనులను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలలో చెరువు కట్టలకు ఇరువైపులా ఉన్న జంగల్ కటింగ్‌తో పాటు రైతుల పంటపొలాలకు సాగునీరు అందించే కాలువలను శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. మండలంలో 20 గ్రామపంచాయతీలలో పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఇప్పటికే పలు గ్రామల్లో చెరువులు, కాలవలను శుభ్రం చేయడం జరిగిందన్నారు. స్వచ్ఛంద సంస్థ వారు రైతులకు సహకారం అందించడం ఎంతో శుభదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంఒల ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బాసాని ఆర్లరెడ్డి, కోట నగేష్, బొంత సారయ్య, కుసుమ సురేష్, సురేందర్ పలువురు రైతులు పాల్గొన్నారు.

## లింగాపురంలో రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభం

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*



మండలం లోని లింగాపురం గ్రామ పరిధిలో ఉన్న కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానంకు వెళ్లే రహదారి అభివృద్ధి పనులను నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ప్రత్యేక నిధులతో ప్రారంభించినట్లు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పెట రమేష్ తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డితో కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలు అందరు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని అన్నారు. అడగగానే రహదారి అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, మాజీ వైస్ ఎంపిపి పురం రాంబాబు, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య, మాజీ ఉపసర్పంచ్ రాగిరి కమలాకర్, మల్లికార్జునస్వామి, దేవస్థానం చైర్మన్ గోపతి ఎల్లయ్య, గోపతి కుమారస్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంఖిత భావంతో పనిచేసిన వారిని మదిలో ఉంచుకుంటాడు

### -ప్రజలకు సేవలందించిన వారిని మరిచిపోరు

*దుగ్గొండి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*



ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించిన వారిని ఎప్పుడు మరిచిపోరాని ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ అన్నారు. మండలంలోని మల్లంపల్లి హైస్కూల్‌లో గురువారం గుత్తికొండ రాదారాణి పదవి విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఆట్లాడుతూ అంఖిత భావంతో పనిచేసిన వారిని ఎప్పుడు ప్రజలు మరిచిపోరన్నారు. అనునిత్యం విద్యార్థులకు సేవలు అందించిన వారిని మరువరన్నారు. అనంతరం రాధారాణిని గజమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాల్, దేవేందర్, శ్రీనివాస్, మహేంద్రనాద్, రఘునాథ్, సుధాకర్, కిషన్, నాగరాణి, వేణుగోపాల్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు చేయడం అలవర్చుకోవాలి

*దుగ్గొండి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*

నెలలో సంపాదించిన సంపాదనను ఒకరోజు పొదుపు చేసుకుంటే వృద్దాప్యంలో ఎవరిపైన ఆధారపడకుండా జీవించవచ్చని ఆదర్శ పురుషుల పొదుపు సమితి అధ్యక్షుడు చీకటి కృష్ణ నిరంజన్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట చైతన్య పురుషుల పొదుపు సంఘం 25వ వార్షిక మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు వడ్డీవ్యాపారస్తుల వద్దకు వెళ్లకుండా పొదుపు సంఘంలో సభ్యత్వ పొంది తక్కువ వడ్డీతో రుణాలు పొందాలన్నారు. అనంతరం చైతన్య పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడిగా అనుమాండ్ల ఈశ్వర్‌రెడ్డిని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడు కందకట్ల మధన్మోహన్, పాలకవర్గం ఈదుల గణపతి, ఘోరం చంద్రమోహన్, మామునూరి విజ్ఞేశ్వర్, ఎస్కే షరీఫ్, కూచన రాజేందర్, ఈదుల నవీన్, సౌడారపు కొమురెల్లి, నల్లగొండ కోటి, శ్రీరాముల ప్రశాంత్, నల్లగొండ రమేష్‌లను ఎన్నుకున్నారు. గణకుడు దండు కర్ణాకర్ పాల్గొన్నారు.



## రైతులు మేలైన విత్తనాలను ఎంచుకోవాలి

*నల్లబెల్లి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*



రైతులు ప్రభుత్వ గుర్తింపు పొందిన మేలైన విత్తనాలను సాగు చేసి అధిక దిగుబడులు పొందాలని యూపిఎల్ అడ్వాంటా సీడ్స్ కంపెనీ ప్రతినిధి జీ.ప్రవీణ్‌గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని వేధనగర్ గ్రామానికి చెందిన రైతు రఘోత్తంరెడ్డి తన వ్యవసాయ భూమిలో యూపిఎల్ అడ్వాంటా సీడ్‌కు సంబంధించిన విత్తనాలు సాగు చేసి అధిక దిగుబడి పొందడంతో ఆ రైతు మొక్కజొన్న పంటలో కంపెనీ ప్రతినిధులు, రైతుల అవగాహన కోసం గురువారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి రైతు వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వం సూచించిన నాణ్యమైన విత్తనాలను ఎంచుకొని అధిక దిగుబడులు పొందడంతో పాటు ఆర్ధికంగా ఎదగాలని ఆయన కోరారు. అనంతరం అధికంగా పండిన కంకులను తోరణంగా ఏర్పాటు చేసి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఎండివో జి.మునేందర్, చింతం వినయ్, రమేష్, సురేష్‌తో పాటు 300 మంది రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి వ్యక్తి అవగాహన కలిగి ఉండాలి

*నల్లబెల్లి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*

ప్రపంచ మేదావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పొందుపర్చిన చట్టాలపై ప్రతి వ్యక్తి అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ బొనగాని రాజేష్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని కొండాపూర్ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం(సివిల్స్ రైట్స్ డే) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలు ఎప్పటికప్పుడు రాజ్యాంగంలో పొందుపర్చిన విషయాలను తెలుసుకోవడంతో పాటు తమ హక్కులు, విధులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా ప్రతి ఉద్యోగి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి విషయంపై జవాబుదారితనంగా విధులు నిర్వహించాలని ఆయన కోరారు. అంటరానితనం అస్పృశ్యత నిర్మూళించడం మనందరి బాధ్యతని ఆయన పేర్కొన్నారు. మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, వివిధ శాఖల అధికారులు, వివిధ సంఘాల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు నిధులు మంజూరే చేయాలని మంత్రికి విజ్ఞప్తి

కాళేశ్వరం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలంలోని అన్నారం ఎంపిటీసీ పరిధిలో లపు అభివృద్ధి కార్యక్రమాలు సమస్యల పట్ల బుధవారం సచివాలయంలో ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబును అన్నారం ఎంపిటీసీ మంచినీళ్ల దుర్గయ్య మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. మద్దులపల్లి నుండి కుంట్లం వరకు బిటీ రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గత బిఆర్ఎస్ హయంలో పలుగుల, కుంట్లానికి సంబంధించిన రైతులు రెండు సంవత్సరాల క్రితం సాగునీటి కోసం 35డీడీలు తీయగా ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదని, తక్షణమే త్రీఫేస్ కరెంటు మంజూరు చేయించాలని, అలాగే అన్నారం పెద్దచెరువు మత్తడి తూము, కాల్వ మరమ్మత్తుల



కోసం ఇరిగేషన్ అధికారులు 23లక్షల 73వేయిల వ్యయం ఖర్చు వస్తుందని అంచనా వేశారని, పెద్ద చెరువు కాలువ ద్వారా అన్నారం పరిధిలోని వందల ఎకరాలకు సాగునీరు అందుతుందని, నిలిచిపోయిన నిధులని మంజూరు చేయించాలనీ, అన్నారంలో 33/11కేవి గల సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయించాలని వారు మంత్రిని కోరారు. ఈమేరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సానుకూలంగా స్పందించినట్లు దుర్గయ్య గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. వారివెంట మహదేవపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు, పలుగుల గ్రామశాఖ అధ్యక్షులు మానేం మహేష్, పలుగుల గ్రామశాఖ ఎస్సీ సెల్ అధ్యక్షులు శంకర్, కాంగ్రెస్ నాయకులు సురేందర్‌లు ఉన్నారు.

## నేడు ఎమ్మార్పీఎస్ డివిజన్ స్థాయి సమావేశం

**-విజయవంతం చేయాలని పిలుపునిచ్చాన కేసారపు నరేష్**

మల్హర్‌రావు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త



మహదేవపూర్ మండల కేంద్రంలో నేడు శుక్రవారం జరిగే ఎమ్మార్పీఎస్ మంథని డివిజన్ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ పిలుపునిచ్చారు. మండలంలోని కొయ్యూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. డివిజన్‌లోని అన్ని గ్రామాల దళిత నాయకులు, ప్రజలు హజరుకావాలని, సమావేశానికి ముఖ్య అతిధులుగా ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ కల్వల శరత్ కుమార్ మాదిగ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బట్టు విజయ్ మాదిగ హజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మహదేవపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ, కాటారం మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం మలహర్ రావు మండల అధ్యక్షులు మంథని సమ్మయ్య మాదిగ, మహజన సోషలిస్ట్ పార్టీ మహదేవపూర్ మండల ఇంచార్జ్ తూటిచెర్ల దుర్గయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల యూత్ నాయకులు ఇందారపు సిద్ధు మాదిగ, సీనీయర్ నాయకులు నల్లబుగ్గ ధర్మయ్య మాదిగ, చిట్యాల సమ్మయ్య మాదిగ పాల్గొన్నారు.

## తపాలా శాఖ ద్వారా ప్రధానమంత్రి సూర్యగర్ ముఫ్త్ బిజిలి యోజన ఎంపిక

కాటారం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త



ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన లబ్దిదారుల ఎంపిక బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖకు అప్పగించిందని మంథని సబ్ డివిజన్ తపాలా శాఖ అధికారి అజారుద్దీన్ సయ్యద్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈస్కీముతో దేశవ్యాప్తంగా ఇండ్లకు సోలార్ రూఫ్ ప్లాంట్లను 40%వరకు సబ్సిడీతో నిర్మించి ఇచ్చి నెలకు 300యూనిట్ల వరకు ఉచితంగా సౌర విద్యుత్తును అందించడమే ఈపథకం యొక్క ఉద్దేశ్యమన్నారు. రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి సహజ వనరులను కాపాడడంపై దృష్టి సారించిందన్నారు. ఈపథకం ద్వారా దేశంలో కోటి ఇండ్ల పైకప్పులపై సోలార్ ప్లేట్లను అమర్చుతారన్నారు. దీంతో సౌర విద్యుత్తు వినియోగం మరింతగా విస్తరించి సామాన్య ప్రజలపై కరెంటు ఛార్జీల భారం తగ్గుతుందన్నారు. ఈపథకం వల్ల ప్రభుత్వానికి ఏడాదికి రూ.75,000కోట్ల విద్యుత్ ఖర్చు ఆదా అవుతుందన్నారు. తపాలా శాఖ సిబ్బంది సహకారంతో ఈపథక లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ప్రజలు ప్రస్తుత తమ విద్యుత్తు బిల్లు, చరవాణి నెంబర్ తదితర వివరాలను తపాలా సిబ్బందికి అందిస్తే ఆ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని వారు తెలిపారు.

# కేసిఆర్ అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాళేశ్వరం ప్రాజెక్ట్

**-బిఆర్ఎస్ మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శనను ఖండిస్తున్నాం**

**-చర్చకు రాకుండా దోబుచులాడిన కేసిఆర్, కేటిఆర్, హరీష్‌రావు**

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి**

కాటారం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాళేశ్వరం ప్రాజెక్టు అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. గురువారం కాటారం మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. బిఆర్ఎస్ చేపట్టిన ఛలో మేడిగడ్డను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మేడిగడ్డ లోపాలను చూపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆహ్వానించినప్పుడు రానీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు ఇప్పుడు రావడం హస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ వాళ్లు కాళేశ్వరం ప్రాజెక్టు పట్ల గొప్పలు చెప్పుకున్నారని, ప్రాజెక్టు కోసం లక్షల కోట్ల ప్రజాధనాన్ని నిర్వీర్యం చేసి వేలకోట్లను కేసిఆర్ కుటుంబం సంపాదించుకుందని అన్నారు. ఎన్నికల ముందు మేడిగడ్డ ప్రాజెక్టు వద్దకు రానివ్వకుండా కేసిఆర్, అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం చూసిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే శ్వేతపత్రం విడుదల చేస్తే కేసిఆర్, కేటిఆర్, హరీష్‌రావులకు ఒంట్లో వణుకు పుట్టిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసిఆర్ అసెంబ్లీకి చర్చకు రాకుండా నల్లగొండ సభకు మాత్రం సిగ్గులేకుండా వెళ్లారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భూసేకరణ పేరుతో రైతులను బెదిరించి అవినీతికి పాల్పడ్డారని, వీటినంతటిని కప్పిపుచ్చుకునేందుకు వారు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ తరువాతనే మేడిగడ్డలో అడుగు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈసమావేశంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎరవెల్లి విలాస్ రావు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ అంగోతు సుగుణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, ఎంపిటీసీలు మహేష్ రవీందర్ రావు, ఉడుముల విజయ రెడ్డి, మంచినీళ్ల దుర్గయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, నాయకులు కొట్టే శ్రీహరి, అంగాజాల అశోక్ కుమార్, చీమల రాజు, కొట్టే ప్రభాకర్, జాగరి రాజబాపు, గడవేని దేవేందర్, కర్క ఉమాశంకర్, కదారి విక్రమ్, మేడిపల్లి కిరణ్, మంత్రి ప్రభాకర్, పాల్గొన్నారు.




## చైర్మన్ పదవిపై కాంగ్రెస్ కన్ను

**-వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాలు**

**-చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాణం పెట్టిన డైరెక్టర్‌లు**

మలహర్‌రావు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త



వివాదాలకు కేంద్రబిందువుగా ఎప్పుడు వార్తల్లో ఉండే తాడిచర్ల ప్రాథమిక సహకార సంఘం మరోమారు అవిశ్వాస తీర్మాణంతో తెరపైకొచ్చింది. 2020సంవత్సరంలో నిర్వహించిన సహకార ఎన్నికల్లో ఒక్కస్థానం మెజారిటీతో చైర్మన్ పదవిని కైవసం చేసుకున్న బిఆర్ఎస్ పార్టీ మల్లారం గ్రామం నుండి బిఆర్ఎస్ డైరెక్టర్‌గా ఎన్నికైన చెప్యాల రామారావును చైర్మన్ కూర్చీలో కూర్చోబెట్టింది. ఆతర్వాత అనేక ఆరోపణలతో పదవి నుండి సస్పెండ్ అయిన చైర్మన్ రామారావు ఇటీవల కోర్టు ఆదేశాలతో తిరిగి చైర్మన్ పదవి చేపట్టారు. శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కీలకమైన ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో ఉత్సాహంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్‌లు చైర్మన్ పదవిపై కన్నేశారు. దానికి అనుగుణంగా పథకాలు రచించిన నాయకులు పూర్తిస్థాయిలో సఫలీకృతం అవడంతో గురువారం అవిశ్వాస పత్రాన్ని అందజేశారు. అవిశ్వాసం నెగ్గేందుకు కాంగ్రెస్ డైరెక్టర్‌లతో పాటు బిఆర్ఎస్ డైరెక్టర్‌లు కూడా మద్ధతు తెలుపుతున్నట్లు తెలుస్తోంది. మద్ధతు తెలిపే డైరెక్టర్‌లతో మంత్రి శ్రీధర్‌బాబు వద్దకు వెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం, ఏడాది పదవీకాలం ఉన్న చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి.

## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

మహముత్తారం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

లంబాడీల ఆరాధ్య దైవమైన సేవాలాల్ జయంతి వేడుకలను మండలంలోని బోర్లగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించుకున్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు సేవాలాల్ 285వ జయంతి వేడుకలకు జడ్పీ ఫ్లోర్ లీడర్, మహముత్తారం జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య ముఖ్య అతిధిగా హజరయ్యారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీరాజ్, ప్రేమ్‌నగర్ మాజీ సర్పంచ్ రమ్య, సేవాలాల్ డివిజన్ స్పెషల్ ఆఫీసర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

మహముత్తారం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త



మండలంలోని కేశవాపూర్ గ్రామానికి చెందిన పుల్యాల లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబాన్ని గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి రూ.5,000/-ఆర్థిక సహాయంగా అందజేశారు. పరామర్శలో నిమ్మగూడెం మాజీ సర్పంచ్ కండెల ప్రమీల, కాంగ్రెస్ పార్టీ మండల సంయుక్త కార్యదర్శి ధన్‌సింగ్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ అజయ్, నాయకులు కండెల వినోద, ఇస్లావత్ పరశురాం, జాడి సుదర్శన్, గౌరవేణి రాజయ్య, జడల కుమారస్వామి, జాడి సడవలి, గౌరవేణి రఘుపాల్, తడండ్ల మాంతయ్య తదితరులు ఉన్నారు.




# మానవ విజ్ఞానానికి చదువు మూలం

## -చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ అన్నమనేని అనిల్‌చందర్‌రావు



ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ: చదువు ప్రతి మనిషికి మూడో కన్నులాంటిదని చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ అన్నమనేని అనిల్‌చందర్‌రావు అన్నారు. గురువారం రోజున భీమారం పల్లెవెల్పుల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినీలను వ్యక్తిత్వ వికాసం, రాబోయే పరీక్షలు సన్నద్దతపై అవగాహన సదస్సు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ప్రిన్సిపాల్ ఏ.మేమలత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అనిల్‌చందర్‌రావు మాట్లాడుతూ నేడు శాస్త్రవేత్తలు అంతరిక్ష ప్రయోగాలు, సాగర గర్భాలలోతు తెలుసుకొని అనేక ప్రజోపయోగ కార్యక్రమాలు చేస్తున్నారంటే అందుకు చదువు ప్రధాన కారణమని, చదువును ఏ రోజైతే నిర్లక్ష్యం చేస్తమో భవిష్యత్ అంధకారమని, చదువు పట్ల శ్రద్ధ ఆసక్తి కనబరిచి తల్లితండ్రులు కన్న కలలు నెరవేర్చాలని, విద్యార్థుల భవిష్యత్ తరగతి గదిలో అధ్యాపకులు బోధించే పాఠాలను శ్రద్ధగా విని భవిష్యత్ దిశా నిర్దేశం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్‌లో ఎదగాలంటే విద్యార్థి దశ ప్రధానమని ఆ దశలో ప్రతి విద్యార్థికి స్వేచ్ఛ ఉంటుందని అయితే ఆ సేచ్ఛ ఇతరులకు ఆటంకం ఉండకూడదని, ఉన్నతమైన భావాలతో ఆశయాలతో ఎదగాలని ప్రయోజకులు కావాలని, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని సమాజహితం కోరే వారుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫ్యాకల్టీ రాధాకృష్ణ, డీసీపీయు సోషల్ వర్కర్ జి.సునీత, చైల్డ్‌హెల్ప్‌లైన్ కేస్ వర్కర్ బి. జయవర్దన్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం హుండీల లెక్కింపు



ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ: నేటి నుండి మేడారం హుండీలను లెక్కించను న్నారు. లెక్కింపుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. హనుమ కొండలోని టీటీడీ కళ్యాణ మండపంలో లెక్కింపు చేయనున్నారు. పది రోజుల పాటు లెక్కింపు కొనసాగనున్నది. పటిష్టమైన భద్రత మధ్య లెక్కింపు జరుగనున్నది. లెక్కింపు కేంద్రం లోపల బయట సీసీ కెమెరాలు, భారీ పోలీసు బందోబస్తు చేయనున్నారు. లెక్కింపులో పాల్గొనే సిబ్బందికి ప్రత్యేక డ్రెస్ కోడ్‌లను ఇవ్వనున్నారు. 518 హుండీలను లెక్కించనున్న అధికారులు. లెక్కించిన నగదును బ్యాంకులో ఏ రోజుకారోజు జమ చేయనున్నారు. ఈసారి మేడారం జాతర ఆదాయం పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల హర్షణీయం

### -ఒక్క నిమిషం నిబంధనను తొలగించాలి
### -బిసిటియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి

ప్రభాతవార్త- సుబేదారి: ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేయడంతో భాగంగా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడానికి ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం హర్షనీయమని బిసిటియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పెరుమాండ్ల సాంబమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డీఎస్సి నియమకాలకు ముందుగా వేసవి సెలవుల్లో పదోన్నతులు, బదిలీ చేపట్టాలని, స్పాట్ బదిలీలు పూర్తి చేయాలని కోరారు. జీవో 317 బదిలీలపై నియమించిన సబ్ కమిటీ చర్చలు జరిపి బాధితులకు న్యాయం జరిగేలా నియమించిన సబ్ కమిటీ చర్చలు జరిపి బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వానికి నివేదిక సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి తీసుకున్న చర్యలన్నింటిపై సమీక్ష చేసి వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు చదువుకునే బడులను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి ఒక్క నిమిషం అనే నిబంధనను తొలగించాలని కోరారు. పరీక్ష కేంద్రాల ఆచూకి సకాలంలో కనుగొనలేకపోవడం రవాణా సౌకర్యలు సరిగ్గా లేకపోవడం. పలు సమస్యలతో విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో హాజరు కాలేని పరిస్థితి నెలకొన్నందున ఒక్క నిమిషము ఆలస్యం అయితే పరీక్ష కేంద్రాల లోపలికి వెళ్లడానికి అనుమతించం అనే నిబంధనై ప్రభుత్వం పునరాలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ నిబంధనతో ఎక్కువగా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు పరీక్ష రాసే అవకాశాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## మృతుల కుటుంబాలకు చేయూతనిచ్చి ఆదుకుందాం

### -తంగెళ్ళపల్లి రమేష్, గొర్రె మహేందర్

ప్రభాతవార్త ఎల్కతుర్తి: మండల కేంద్రంలో అనారోగ్య ముతో మృతి చె అంబాల రమేష్ వారి భార్య అంబాల అనిత మరణించగా వారి పార్థివ దేహంకు పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానకు తంగళ్ళపల్లి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, పొన్నం యువసేన ఆధ్వర్యంలో మృత్యురాలు అంబాల అనిత కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏ ఆపదలో ఉన్న పొన్నం యువసేన నాయకులను సంప్రదించవచ్చని, ఎల్లవేళలా కృషి చేయడానికి తోడుగా ఉంటామని వారు తెలిపారు. ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబా స్వామి, పాక రమేష్, గొడిశాల రాజయ్య, ఓబిసి మండల అధ్యక్షుడు గోడిశాల నరేష్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వెల్దురు రత్నాకర్, ఇందిరానగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు అంబాల రమేష్, అంబాల జగన్, అంబాల చింటూ ప్రదీప్, రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## బండి ప్రజహిత పాదయాత్ర ఓట్ల కోసం: మండల కాంగ్రెస్ నేతలు



భీమదేవరపల్లి ప్రభాతవార్త: ఎంపీ బండి సంజయ్ ప్రజాహిత పాదయాత్ర ఓట్ల కోసమేనని మండల సీనియర్ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. గురువారం మాజీ ఎంపీపీ కోడూరు సరోజన నివాసంలో ప్రెస్‌మీట్‌లో మాజీ ఉపసర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొలుగురి రాజు మాట్లాడుతూ.. ఎన్నికలు రాగానే అభివృద్ధి పనులు పాదయాత్రలు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ గుర్తు వస్తాయని, గత నాలుగున్నర సంవత్సరాలు మండల గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని పట్టించుకోకుండా కుల మతాలను పాదయాత్రలు అడ్డుపెట్టుకొని ఓట్లు దండుకోవడానికి రావడం అమానుషమని అన్నారు. గతంలో ఈ ప్రాంతంకు స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ ఎంపీగా పదవిలో ఉన్నప్పుడు ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్స్, మండలంలోని ప్రతి గ్రామంలో నీటి కొరత ఉండడంతో నీళ్ల ట్యాంకీలను, బోర్లను, డ్రైనేజీలను కేంద్రం నుండి నిధులు తీసుకువచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తూ తెలంగాణ ఉద్యమ సమయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని ఎదిరించి ఉద్యమకారుడుగా నిలిచి తెలంగాణ సాధనకు తన వంతు కృషి చేశారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పొన్నం ప్రభాకర్ అభివృద్ధి పనులకు ఒక దినపత్రిక ప్రశ్నించిందని చూపిస్తూ గుర్తు చేశారు. అదే బండి సంజయ్ ఈ ప్రాంత ఎంపీ ఉండి కేవలం ఎన్నికలు వచ్చే ముందు రూ.11లక్షల నిధులను మండలాలు తీసుకువచ్చి అభివృద్ధి చేశామని ప్రగల్భాల్ పలకడం ఈ ప్రాంత ప్రజలకు అవమానమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరి లక్ష్మారెడ్డి, ఆదరి రవి, డబ్బా శంకర్, కొడకండ్ల సుదర్శన్‌రెడ్డి, ఆర్.వెంకట్‌రెడ్డి, మొండయ్య, సతీష్, మాడుగుల చింటూ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య ఇక్బాల్ అలీకి ఔట్‌లుక్ ఎక్సెలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్ అవార్డు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: కేయూ అర్థశాస్త్ర అధ్యాపకులు శాతవాహన యూనివర్సిటీ మాజీ వీసీ ఆచార్య మహమ్మద్ ఇక్బాల్ అలీకి ఔట్‌లుక్ బిజినెస్ అనే సంస్థ విద్యారంగంలో చేసిన కృషికి ఎక్స్‌లెన్స్ ఇన్ ఎడ్యుకేషన్ అవార్డుతో సన్మానం చేశారు. గత పదేళ్ల కాలంలో విద్యారంగంలో వస్తున్న మార్పులు, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యారంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తు విద్యాబోధన చేసేవారికి ఈ అవార్డును ఇస్తామని ఓట్లు బిజినెస్ నిర్వహకులు తెలిపారు. ఈసందర్భంగా ఆచార్య మహమ్మద్ ఇక్బాల్ అలీకి పలువురు అధ్యాపకులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.




## 3న పర్వతగిరిలో సర్వసభ్య సమావేశం

పర్వతగిరి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త: పర్వతగిరి మండలంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మార్చి 3న మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు లునావత్ కమలాపంతులు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశానికి వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరవ్వనున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని పాత్రికేయులు, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు విచ్చేసి మండల సర్వ సభ్య సమావేశంలో పాల్గొనవలసిందిగా కోరారు.

## టిఐ3 నరసింహయ్య సేవలు మరువలేం

### -వరంగల్ టు డిపో మేనేజర్ జి.సురేష్



ప్రభాతవార్త- బాలసముద్రం: టిఎస్ఆర్‌టిసి వరంగల్ టూ డిపోలో పదవీ విరమణ చేసిన ఎం.నరసిం హయ్య సేవలు మరువలేవని, డిపో మేనేజర్ జి.సురేష్ కొనియాడారు. ఈ రోజు వరంగల్ టూ డిపోలో టిఐ3గా పదవీవిరమణ పొందిన నరసింహయ్య కండక్టర్‌గా, ఏడీసీగా టిఐ3గా ఆర్టీసికి నరసింహయ్య సేవలు ఎప్పటికీ మరువలేమని ఒక కమిట్మెంట్ కలిగిన వ్యక్తి అని చెప్పిన పని తూచా తప్పకుండాపై అధికారుల ఆదేశం మేరకు పనిచేసేవాడని ఏ రోజు అధికారుల నుంచి ఎటువంటి మాట రాకుండా పనిచేసేవాడని సుమారు 38 సంవత్సరాలు సర్వీస్ చేసిన నరసింహయ్య సేవలు ఆర్టీసి ఎన్నడు మరువలేమని కొనియాడారు. ఈ పదవీ విరమణ సభలో సిఐ జ్యోత్స్న మేడం, ఎంఎఫ్ అమల, ఆఫీస్ సూపరిండెంట్ సురేష్, కార్మిక సంఘనాయకులు, ఎడిసిలు, సెక్యూరిటీ సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్‌లు, అధిక సంఖ్యలో పాల్గొని నరసింహయ్య సేవలను కొనియాడారు.

## దామేర సమ్మక్క సారలమ్మ జాతర ఓట్ల లెక్కింపు

### -ఆదాయం లక్ష ముప్పై పాతవి నలుబై వేయులు

ప్రభాతవార్త ఎల్కతుర్తి: మండలంలోని దామెరా గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర అంగరంగ వైభవంగా భక్తులు జాతర వైభవంగా నడుపుకొగ జాతర చక్కగా నడుపుకొనుటకు కమిటీ చైర్మన్‌గా రామ్ సింగ్ గౌరవ సభ్యులుగా చల్ల రమణారెడ్డి, చల్ల రవీందర్ రెడ్డి గణకులుగా పండుగ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ సుక్క కొమురయ్య, దయకర్ రెడ్డి, డైరెక్టర్లుగా సాతరి సదయ్య, కాదారి రవీందర్ మొదలగువారు సమ్మక్క జాతర జరుపుకొనుటకు మెంబర్‌గా ఉండి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చెయ్యగా, గత నాలుగు రోజుల జాతరలో భక్తులు వివిధ జిల్లాల నుండి మండలాల నుండి దామేర గ్రామానికి చేరుకొని అతి ఉత్సాహంగా ఏర్పాటు చేసుకున్నారు. జాతరలో ఉండి లెక్కించగా రూ.1,02,016 చిట్టీల మీద 71200 టెండర్ల మీద 36000 వచ్చినట్లు పాలకవర్గం తెలిపారు. ఇంతకుముందు జరిగిన జాతరలో వచ్చినవి ఆదాయం ఖర్చులు పోను 41000 పాతవి మిగిలి ఉన్నాయని, వాటిని కలుపుకొని ఖర్చులు జమలు తెలియజేస్తామని పాలకవర్గం తెలిపారు.

## విద్యార్థులకు మోటివేషన్ తరగతులు

*ఇనుగుర్తి,ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని జడ్పిఎస్ఎస్ పాఠశాలలో ఓద్దిరాజు ట్రస్టు



ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యార్థులకు వైద్య పరిక్షలు నిర్వహిం చడంతోపాటు ఎచ్ఎం రూపారాణి అధ్యక్షతన సైకాలజీ రిటైర్డు ఉ యులు దామోదర్‌రావుచే మోటివేషన్ తరగతులను నిర్విహించారు.అనంతరం ట్రస్టు పౌందర్ ఓద్దిరాజు సుభాష్ చందర్ వాటర్ బాటిల్స్ అందచేసిన అనంతరం మాట్లాడుతూ..... ఉపాద్యాయులు భోదిస్తున్న విషయాంశాలను శ్రద్ధగా వింటూ పరీక్షల్లో అనుకున్న లక్ష్యాలతో ఉత్తీర్ణులు కావాలని సూచిం చారు.ఇనుగుర్తికి తెలంగాణేలోనే మొదటగా తెలుగు దినపత్రికను స్థాపించి 7సంవత్సరాలు ఏకదాటిగా నడిపిన చరిత్ర ఉందన్నారు.ఇప్పటివరకు ట్రస్టు ఆధ్వర్యంలో ఆలయాల అభివృద్ధికి కృషిచేశామని,ప్రస్తుతం విద్యపై దృష్టిసారించినట్లు తెలిపారు.ఇకపై విద్య పరంగా అన్ని విదాలుగా ట్రస్టు ఆందుబాటులో ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో రచయిత పద్మ,మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి,పిఎచ్‌సి డాక్టర్ సురేష్,ఓద్దిరాజు మన మ్రదరావు,బొబ్బిలి మహేందర్‌రెడ్డి,పిఈటి రాజేందర్,పంజాల సోమనర్సయ్య అద్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు హైస్కూల్‌లో స్వయంపాలన దినోత్సవం

*గూడూరు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*



గూడూరు జెడ్పీ బాలుర ఉన్నతపాఠశాలలో గురువారం స్వయం పరిపాలనా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా అవతారం ఎత్తి తరగతి గదుల్లో పాఠ్యాంశాలు భోధించి న్యాయ నిర్ణేతలను ఆకట్టుకున్నారు. హెచ్ఎంగా, డిఇఓగా పదవ తరగతికి చెందిన ఎం ప్రశాంత్, జి రేవంత్‌లు వ్యవహరించగా మరో 20 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ పాత్రలు పోషించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో తరగతి గదుల్లో పొందిన అనుభవాన్ని, అనుభూతిని తోటి విద్యార్థులతో పంచుకున్నారు. పాఠశాల హెచ్ఎం చీర భిక్షపతి ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ నైపుణ్యాల అభివృద్ధికి పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## బాల కుమారస్వామి జాతరకు

*రావాలని మంత్రి సీతక్కకు ఆహ్వానం*



ములుగు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త : సమ్మక్క సారలమ్మ జాతర అనంతరం ఆదివాసీలు జరుపుకునే చిన్న చిన్న జాతరల్లో ఒకటైన బాలగోముడు అలియాస్ బాల కుమారస్వామి జాతరను మార్చి 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్నందున డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో పూజారుల సంఘం సభ్యులు కొట్టెం సారయ్య, కొట్టెం రాజులు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకు ములుగు జాతరకు రావాలని ఆహ్వాన పత్రిక ఇచ్చారు. జాతర సందర్భంగా మొదటి సారిగా గుడికి సంబంధించిన అలంకరణ, పెయింటింగ్, రిపేర్స్ మరియు సర్వాపూర్ నుండి వయా జగ్గన్నగూడెం వరకు రోడ్డు మరమ్మతులు చేయాలని కోరారు. అలాగే జగ్గన్నగూడెం గ్రామంలో కూడా త్వరలో నిర్వహించబోయే శ్రీ సమ్మక్క పండుగకు ఆర్థిక సహాయం చేయాలని మంత్రి కోరగా ఆమె సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్‌కు సిఫారసు చేయడం జరిగింది.

## 398 టీచర్లకు పెన్షన్ బెనిఫిట్స్ అందజేయాలి

### మంత్రి సీతక్కకు వినతి పత్రం ఇచ్చిన పెన్షనర్స్

*ములుగు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :*



ఆంధ్రప్రదేశ్‌లో ఇచ్చినట్లుగానే రూ. 398 వేతనంపై పనిచేసిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్‌లు ఇస్తూ పెన్షన్ బెనిఫిట్స్ మంజూరు న్యాయం చేయాలని తెలంగాణ 398 స్పెషల్ టీచర్స్ అండ్ పెన్షనర్స్ అసోయియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు జగన్నాథం ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ శాఖా మంత్రి సీతక్కకు గురువారం వినతి పత్రం ఇచ్చి కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కేవలం రూ. 398 వేతనంపై స్పెషల్ టీచర్లుగా, ప్రత్యేక వ్యాయామ ఉపాధ్యాయులుగా ప్రభుత్వం నియమించింది కానీ పోస్టులు లేని కారణంగా కొందరు మాత్రమే సుమారు 6 సంవత్సరాలకు పైగా పనిచేసి నష్టపోయారని వారు తెలిపారు.

## ధర్మారెడ్డి అసత్య ప్రచారలు మనుకోండి

*ఆత్మకూరు,ఫిబ్రవరి 29 ప్రభాతవార్త*

పరకాల మాజి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కాంగ్రెస్ పార్టిపై అత్యాప్రచారులు మనుకోవాలని ఆత్మకూరు మండల కాంగ్రెంస్ పార్టీ అధ్యక్షడు కామలపూరం రమేష అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి. రమేష్ మాట్లాడుతూ అగ్రంపహడ్ జాతరలో ఉద్దేశపూర్వంగానె బిఆర్ఎస్ నాయకులు గొడువ సృష్టించారని రమేష్ అరోపించారు. గొడువ కారకుల పై పోలీసులు చర్యలు తీసుకుంటే ధర్నా చేస్తామని ధర్మారెడ్డి అనడం సిగ్గుచేటు అన్నారు. బిఆర్ఎస్ నాయకులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి కోట్టించారని చల్లా ధర్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులపై అసత్యప్రచారలు చేయడం మానుకోవాలన్నారు.గతంలోనే బిఆర్ఎస్ పార్టి నాయకుల పైఅనేక కేసులు నమోదై వున్నాయని రమేష్ అరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెంస్ నాయకులు బిరం సుధ ాకర్‌రెడ్డి,క ుమారసా ్వమి,వాసు,మా హిపాల్‌రెడ్డి,నాగె ల్లి సామెల్,తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి గేటును ఢీ కొట్టిన ద్విచక్రవాహనం

### అక్కడికి అక్కడే వ్యక్తి మృతి

*ఏటూర్‌నాగారం,ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పోలీస్ స్టేషన్ రోడ్డు ముందు ఉన్నటువంటి గేటును ఓ వ్యక్తి ద్విచక్రవాహనంపై వస్తున్న క్రమంలో అదుపు తప్పి గేటును ఢీ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన పాలకుర్తి వెంకటేశ్వర్లు (49) తన ద్విచక్రవాహనంపై చిన్నబోయినపల్లి వైపు వెళ్తుండగా ఐటిడిఏ ముందుగల మూలమలుపు వద్ద ద్విచక్రవాహనం అదుపు తప్పి సమీపంలోనే ఉన్న పోలీస్ స్టేషన్ ముందు రోడ్డునందు ఏర్పాటు చేసిన భారీ గేటును అతివేగంగా వచ్చిన ద్విచక్రవాహనం బలంగా ఢీ కొట్టడంతో అతను అ క్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, ఎస్ఐ కృష్ణ ప్రసాద్ మృతదేహాన్ని పోస్టు మర్టం నిమత్తం సామాజిక వైద్యశాలకు తరలించారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## తాడిచెట్టుపై నుండి పడి చికిత్స పొందుతూ గీతా కార్మికుడు మృతి

*నడికూడ,ప్రభాతవార్త:*

హన్మకొండ జిల్లా నడకూడ మండలం రాయపర్తి గ్రామంలో గ్రామానికి చెందిన మార్క ఉమేష్ అనే గీతాకార్మికుడు తాడిచెట్టుపై నుండి పడి తీవ్రగాయాలు కాగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.వృత్తిలో భాగంగా మంగళవారం రోజున తాడిచెట్టు ఎక్కగా మోకు జారడంతో కింద పడిపోయాడు.తోటి గీతాకార్మికులు వెంటనే ఎంజిఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు.30 సంవత్సరాలుగా గీతా వృత్తినే నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న ఉమేష్ మరణించడం అతని కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోయిన ట్లయిందని రాయపర్తి గౌడ సంఘం అద్యక్షులు మార్క తిరుపతి బాదను వ్యక్తం చేశారు.ఉమేష్ కుటుంబానికి



ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందాలని ఈ సందర్భంగా కోరారు.

## మంత్రి సీతక్కను కలిసిన కాంగ్రేస్ నాయకులు

*వెంకటాపూర్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :*

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క)ను వెంకటాపూర్ మండలం పాపయ్యపల్లె గ్రామానికి చెందిన గ్రామ కమిటీ అధ్యక్షులు మూడెడ్ల రాజేందర్, మండల బిసి మహిళ అధ్యక్షురాలు ఇజిగిరి మమత, ములుగు జిల్లా కాంగ్రేస్ సీనియర్ నాయకులు బోడ రాములు ములుగు క్యాంప్ కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



## ద్వితీయ సంవత్సర పరీక్షలకు ఐదుగురు గైర్హాజర్

*గూడూరు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*

గూడూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు దామరవంచ గిరిజన బాలుర గురుకుల కళాశాల, బ్రాహ్మణపల్లి కస్తూర్బా బాలికల కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 188 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా అందులో ఐదుగురు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్లు పరీక్షా కేంద్రం సూపరిండెంట్ సుమన్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం మొదటి రోజు సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది

# అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 29 (ప్రభాతవార్త) :**
కేయూ పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని నాల్గవ రోజు యూనివర్సిటీ ఎస్‌డీఎల్‌సీఈ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. గత ప్రభుత్వ పాలకులు విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించడంలోచొరవ చూపకపోవడంతో రాజ్యాంగ నిబంధనల స్ఫూర్తికి వ్యతిరేకం కాబట్టి రాజ్యాంగం మాకు కల్పించిన హక్కుల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరిస్తే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని గౌరవించినట్లే నని వారు తెలిపారు. పార్ట్‌టైం అధ్యాపకుల డిమాండ్లు అర్హత కలిగిన పార్ట్‌టైం అధ్యాపకులను కాంట్రాక్టర్ అధ్యాపకులుగా క్రమబద్ధీకరించాలని,పార్ట్‌టైం అధ్యాపకుల పీరియడ్ రెమ్యునరేషన్ రూ.700 నుంచి రూ.1000 పెంచాలని ధర్నా నిర్వహించారు. గత పదిహేను సంవత్సరాలుగా ప్రతినెలా జీతంలేకున్నా ఉన్నత విద్యను బోధిస్తూ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషిచేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకుల పట్ల నిర్లక్ష్యం వహించడం శోచనీయం అని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా విశ్వవిద్యాలయ అధికారులు,



ప్రభుత్వం స్పందించి తమ సమస్యలపట్ల సానుకూలంగా స్పందించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పార్ట్‌టైం అధ్యాపకుల అధ్యక్షుడు డాక్టర్ వై.రాంబాబు, డాక్టర్ దేవోజీనాయక్, జనరల్ సెక్రటరీ డాక్టర్ నరేందర్‌నాయక్, డాక్టర్ రమేష్, డాక్టర్ భాగ్యమ్మ, డాక్టర్ నవీన్, డాక్టర్ లక్ష్మీనారాయణ, పూజిత, రజని, డా.నవీన్, డా.సదానందం, డా.చందర్ పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ గ్యారంటీ అమలులో నిబంధనలు సడలించాలి

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 29 (ప్రభాతవార్త) :**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలో ఒకటైన 500రూపాయలకు గ్యాస్ సిలిండర్ గ్యారంటీ అమలులో ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సడలించాలని ప్రభుత్వానికి ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డా.తిరునాహరి శేషు విజ్ఞప్తిచేశారు. మహిళ పేరుపై గ్యాస్ కనెక్షన్ ఉండాలనే నిబంధన పెట్టడం వలన లక్షలాదిమంది ఈ గ్యారంటీ ద్వారా లబ్ధిపొందలేకపోతున్నారు కాబట్టి ఈ నిబంధన ఎత్తివేయాలని ప్రభుత్వానికి విజ్ఞపినచేశారు. ఈ నిబంధన వలన గ్యారంటీ లక్ష్యాలు, ఉద్దేశాలు దెబ్బతింటున్నాయని, ఈ నిబంధన ఎత్తివేయాలని తెలిపారు. రాష్ట్రంలో ఒకకోటి 24లక్షల ఎల్‌పీజీ కనెక్షన్లు ఉంటే ఈ గ్యారంటీ ద్వారా కేవలం 40లక్షల మందిమాత్రమే లబ్ధిపొందబోతున్నారని, గ్యాస్ కనెక్షన్



ఎవరిపేరుపై ఉన్నా ఆహారభద్రత కార్డు ఉన్న ప్రతీ కుటుంబానికి గ్యారంటీ వర్తింపచేయాలని కోరారు. కార్యక్రమంలో రమేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి నూతన ఎస్ఐగా నరేష్

**రఘునాథపల్లి, ఫిబ్రవరి29 (ప్రభాతవార్త) :**



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సాధారణ బదిలీల్లో భాగంగా రఘునాథపల్లి నూతన ఎస్ఐగా దూదిమెట్ల నరేష్ గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలపరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతో పాటు శాంతి పద్ధతులకు విఘాతం కలిగించే వారిపట్ల కఠినచర్యలు తీసుకుంటామన్నారు.

## నూతన ఎస్ఐగా పదవీబాధ్యతలు స్వీకరించిన చింతరాజు

**లింగాలఘణపురం, ఫిబ్రవరి29 (ప్రభాతవార్త) :**



మండలంలో నూతన ఎస్ఐగా చింతరాజు పదవీబాధ్యతలు స్వీకరించారు. నర్సంపేట నుంచి లింగాలఘణపురంకు ఎస్ఐగా బదిలీపైవచ్చిన చింతరాజు గురువారం పదవీ బాధ్యతలు స్వీక రించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరు సహకరిస్తే అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. అందరూ పోలీసులకు సహకారం అందించాలని, చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తే కఠినచర్యలు తప్పవని తెలిపారు.

## గంగారంలో నేడు మంత్రి సీతక్క పర్యటన

**గంగారం, ఫిబ్రవరి 29, (ప్రభాతవార్త**
గంగారం మండలంలో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి డాక్టర్ అనసూర్య మార్చి 1న పర్యటించనున్నట్లు కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆరోజు ఉదయం 10 గంటలకు గంగారం చేరుకోనున్న మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారన్నారు. అనంతరం కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో మంత్రికి సన్మాన కార్యక్రమం ఉంటుందని, మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమాలకు హాజరు కావాలని ఆయన కోరారు.

## మండల పరిషత్ నిధులనుంచి శివాలయంకు దారి

**చిల్పూర్, ఫిబ్రవరి29 (ప్రభాతవార్త) :**



చిల్పూర్ మండలం వెంకటాద్రిపేటలో మండలపరిషత్ నిధుల నుంచి శివాలయంకు భక్తులకు దర్శనం చేసుకోవడానికి రోడ్డుపనులు ప్రారంభించినట్లు ఎంపీటీసీ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ కందుల రఘుపతి, గాదెజయపాల్‌రెడ్డి, తోకల వెంకట్‌రెడ్డి, ఎండి.రహీం, చింతసాంబయ్య సుంకరి శ్రీను, యాదగిరి, ఉస్మాన్ పాల్గొన్నారు.

## నూతన ఏసీపీని సన్మానించిన పెద్దికృష్ణమూర్తి

**దేవరుప్పుల, ఫిబ్రవరి29 (ప్రభాతవార్త) :**
వర్ధన్నపేట ఏసీపీ ఎ.నర్సయ్య నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం దేవరుప్పుల మండల పోలీస్‌స్టేషన్‌కు సందర్శించిన ఏసీపీని దేవరుప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తి గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారివెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల అనిల్‌కుమార్, నాయకులు తోటకూరి రమేష్, చింత నిఖిల్, ఉప్పుల ప్రకాష్, కదారి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం వార్త
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం



## శ్రీశ్రీశ్రీ భూలక్ష్మి, శ్రీలక్ష్మి నాభిశిల (బొడ్రాయి) ప్రతిష్టాపనోత్సవం

**పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 29, (ప్రభాతవార్త**



వరంగల్ నగరంలోని 32, 33 డివిజన్ వారి సంయుక్త పరిధి శిరంగి రాజారాం తోట (ఎస్ఆర్ఆర్ తోట) శ్రీ ఆకారపు వీరలక్ష్మి బడి పక్కన గురువారం శ్రీశ్రీశ్రీ భూలక్ష్మి, శ్రీలక్ష్మి నాభిశిల (బొడ్రాయి) ప్రతిష్టాపన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ ప్రతినిధులు మేయర్‌ను శాలువాతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పల్లం పద్మ రవి, ముష్కమల్ల అరుణ సుధాకర్, మాజీ కార్పొరేటర్ వేణుగోపాల్, బొడ్రాయి కమిటీ సభ్యులు తాటిపాముల భిక్షపతి, చిలువేరి రవీందర్, బండి కుమారస్వామి, ఊరుగొండ శంకర్, బొల్లం మధు, పరదేశి రాజేష్, మడిపల్లి వినయ్, బండారి పూర్ణచందర్, సిహెచ్.దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 5న జర్నలిస్టుల సమస్యలపై సిఎంతో సమావేశం

### మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి

**పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 29, (ప్రభాతవార్త**



తెలంగాణ జర్నలిస్టుల సమస్యలపై మార్చి 5న సిఎం రేవంత్ రెడ్డి మీటింగ్ నిర్వహించ నున్నారని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్‌కు 4 వైపులా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు. జవహర్ లాల్ సొసైటీ కేస్ క్లియర్ అయినా గత ప్రభుత్వం ఇవ్వలేదు. ఆ విషయం అల్లం నారాయణ కూడా ఒప్పుకున్నారని తేల్చి చెప్పారు. హెల్త్‌కార్డులు పని చేసేలా సిఎంతో మాట్లాడుతానన్నారు. అవాస్తవాలు మాట్లాడితే ఎవరూ ఒప్పుకోరని, సోషల్ మీడియా పెద్ద ప్రమాదకరంగా మారిందన్నారు. జర్నలిస్టుల ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తామని శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## మూడు ఉద్యోగాలకు అర్హత సాధించిన మహిళ

**నెక్కొండ, ఫిబ్రవరి 29, (ప్రభాతవార్త**
నెక్కొండ పట్టణ కేంద్రానికి చెందిన సొంటిరెడ్డి(లింగాల) శ్రావణి-వేణుగోపాల్‌రెడ్డి గత వారం రోజుల నుంచి విడుదల చేసిన తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్‌బోర్డు (టీఆర్ఐఈబీ-గురుకుల్) ఫలితాలలో, డిగ్రీ లెక్చరర్ కెమిస్ట్రీ జూనియర్ లెక్చరర్ కెమిస్ట్రీ, పిజిటి ఫిజికల్ సైన్స్‌లో తెలంగాణ స్టేట్ లెవల్‌లో 147 ర్యాంకు సాధించారు. పోస్టు గ్రాడ్యుయేషన్ టీచర్(పీజీటీ), మూడు ఉద్యోగాలకు ఎంపిక కావడం సంతోషకరం. గత రెండు సంవత్సరాల నుంచి తీవ్రంగా పట్టుదలతో, ప్రిపేర్ అయినారు. గత ఐదు సంవత్సరాల నుంచి కాంట్రాక్టు అధ్యాపకురాలుగా చేస్తున్నారు.



# పది పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు పేరు తీసుకురావాలి

మొదటి పేజీ తరువాయి :

గాంధీ పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్ మౌళిక సౌకర్యాలను పాఠశాల ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థినీలకు భౌతికశాస్త్రం, గణితం, ఇంగ్లీషు సబ్జెక్టులలో పాఠా లను బోధించారు. ఈసందర్భంగా విద్యా ర్థులను ఆయా సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి వారి మేధోశక్తిని పరిశీలించారు. తకవరలో జరుగనున్న 10వ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యా ర్థులకు సూచించారు. సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు పరీక్షలంటే బయపడొద్దని ఒత్తిడిని జయించాలని చెప్పారు. పరీక్షల సమయంలో ఆరోగ్య పరిరక్షణ కూడా చాలా ముఖ్యమని తగు జాగ్రత్తలు ఆప టించాలని కలెక్టర్ సూచించారు. విద్య మాత్రమే మనిషిని ఉన్నత స్థాయికి చేర్చగలదని, అందరూ బాగా చదివి ఉన్నత స్థాయికి చేరాలని చెప్పారు. కార్యక్రమంలో కస్తూరిభా గాంధీ పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థినీలు తది తరులు పాల్గొన్నారు.



# ప్రజలకు స్వచ్ఛమైన సురక్షిత త్రాగునీరు అందించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

*గణపురం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*

నీటి శుద్ధీకరణలో నాణ్యతా ప్రమాణాలు పాటించి ప్రజలకు స్వచ్ఛమైన సురక్షిత త్రాగునీరు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదే శించారు. గురువారం గణపురం మండలం గాంధీ నగర్లో నిర్మించిన వాటర్ గ్రిడ్ పంపు హౌస్‌ను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా పంప్‌హౌస్‌లోని నీటి సామర్థ్యత, పంపింగ్, నీటి శుద్ధీకరణ ప్రక్రియ, నీటి ప్రమాణాలను పరీక్ష చేసే విధానాన్ని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. త్రాగునీరు ప్రమాణాలను మైలారం గ్రామ పంచాయతీ ప్రాంగ ణంలో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ నీటిని గ్రిడ్‌లో పనిచేసే ల్యాబ్ టెక్ని షియన్‌లతో నీటి నాణ్యతను పరీక్ష చేయి ంచారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..నీటి సరఫరా, త్రాగునీరు వినియోగంపై కలెక్టర్ స్వయంగా వెళ్లి కుటుంబాలను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇందుకు కావలసిన మౌళిక ఆర్థికపరమైన అంశాలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. కార్య క్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ మాణిక్యరావు, ఈఈ నిర్మల, గ్రిడ్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సంత్ సేవాలాల్ చూపిన మార్గం అనుసరించాలి

**పంచాయతీ రాజ్ శాఖా మంత్రి డా. సీతక్క**

*ములుగు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :*

సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంను అనుసరించాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ వారి 285 జయంతి ముగింపు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ గొప్ప సంఘ సంస్కర్తని, ఆయన చేసిన బోధనలు ఎంతో గొప్పవని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని సీతక్క తెలిపారు. సేవాలాల్ మహారాజ్ భవని నిర్మాణం కోసం గతంలో కేటాయించిన స్థల పరిశీలన చేసి 15 రోజుల్లో శంకుస్థాపన చేయించుటకు కృషిచేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ బంజారా జాతి అభివృద్ధికి, వారి అభివృద్ధికి 22 సూత్రాలను అందించారని అన్నారు. మాజీ ఎంపీ అజ్మీర సీతారాంనాయక్ మాట్లాడుతూ సేవాలాల్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలని తెలిపారు. గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ బంజారా జాతికి సేవాలాల్ చూపిన విధంగా ఏకతాటిపై ఉండాలని, మద్యం, మాంసంకు దూరంగా ఉండాలని, బంజార సంస్కృతిని కాపాడుకోవాలని పేర్కొన్నారు.



# పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టులే

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**-సిరబోయిన కర్ణాకర్ సహా వెయ్యిమంది సిపిఐలో చేరిక**

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం హనుమకొండ కేయూ రోడ్ జంక్షన్ నుండి సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణకర్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం హనుమాన్‌నగర్ నుండి కేయూ రోడ్‌లోని శారద ఫంక్షన్‌హాల్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిరబోయిన కర్ణకర్ సహా వెయ్యి మంది బిఆర్ఎస్ నుండి సిపిఐలో చేరారు. వారందరికి పార్టీ కండువాలు కప్పి సిపిఐలోకి సాదరంగా ఆహ్వానించి అనంతరం కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ అధికారం కోసమే పనిచేస్తున్న పార్టీలకు ఎన్నికలప్పుడే ప్రజల సమస్యలు గుర్తుకు వస్తాయని, కానీ ఎర్రజెండా పార్టీలు నిరంతరం ప్రజల మధ్యనే ఉంటాయని అన్నారు. నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం లక్షలాది మందిని సమీకరించి భూపోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐదని అన్నారు. హనుమకొండలో బిఆర్ భగవాన్‌దాస్ లాంటి నాయకులు పేదలను సమీకరించి గుడిసెలు వేయించారని, సిపిఐ నాయకులు పేదల గురించే ఆలోచిస్తారని అన్నారు. గాలి నీరు, భూమి ఆకాశం ఉన్నంత కాలం ఎర్రజెండా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం ఎర్రజెండాతోనే సాధ్యమని అన్నారు. అసెంబ్లీలో ఒక్క ఎమ్మెల్యే ఉన్నా ప్రజలందరి గొంతుకగా నిలిచారని, కార్మిక, శ్రామికుల గళాన్ని వినిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన ప్రభాకర్ మాట్లాడుతూ తామంతా తిరిగి మాతృ సంస్థ సిపిఐ లోకి చేరడం సంతోషంగా ఉందని, భవిష్యత్‌లో పార్టీ ఎలాంటి కార్యక్ర మాలకు పిలునిచ్చినా విజయవంతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన వహించగా ఎన్ఎఫ్ఐడబ్ల్యూ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, షేక్ బాషుమియా, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు ఏశబోయిన శ్రీనివాస్, బుస్సా రవీందర్, కర్రె లక్ష్మణ్, ఊట్కూరి రాములు, గన్నారపు రమేష్, గుండె బద్రి, లలిత, రమ, రవి, రమేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలకు 4074విద్యార్థుల హాజరు

*జనగామ టౌన్, ఫిబ్రవరి29 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా వ్యాప్తంగా 18పరీక్షా కేంద్రాలలో బుధవారం నుంచి ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ప్రారంభం కాగా, గురువారం జరిగిన పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 4074మంది విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలో మొత్తం 18పరీక్షా కేంద్రాలకు హాజరు కావాల్సి న జనరల్ విద్యార్థుల సంఖ్య 3105 ఉండగా 3062మంది విద్యార్థులు మాత్రం హాజరయ్యరని, 43మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఒకేషనల్ పరీక్షలకు 1065మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 1012మంది విద్యార్థులు హాజరు కాగా, 53మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. మొత్తం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు సంబంధించి 4170మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 4074మంది విద్యార్థులు హాజరు కాగా, 96మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 97.70శాతం మంది హాజరైనట్లు తెలిపారు. గురువారం పరీక్షలకు డీఈసీ సభ్యులు జనగామ జిల్లాకేంద్రంలోని ముస్లిం మైనార్టీస్కూల్, శ్రీగాయత్రి జూనియర్ కాలేజీ, ప్రెస్టన్ జూనియర్ కాలేజీ, తేజస్వీ జూనియర్ కాలేజీ, ప్రభుత్వ జూనియర్ కాలేజీ(గర్ల్స్)లను, అలాగే నర్మెటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి పరిశీలించగా, ఫ్లయింగ్‌స్క్వాడ్ సభ్యులు స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, టీఎస్‌డబ్ల్యూ ఆర్‌జేసీ, మోడల్ జూనియర్ కళాశాలలను సందర్శించినట్లు తెలిపారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంఎల్ఎ

*భూపాలపల్లి, ఫిబ్రవరి29, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వేశాలపల్లి గ్రామంలో 40 లక్షల వ్యయంతో నిర్మించనున్న సైడ్ డ్రైనేజీ పనులను గురువారం ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణ రావు గుత్తేదారులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. అదే విధంగా సెగ్గంపల్లి రామాలయం వద్ద నూతనంగా నిర్మించిన కాంపౌండ్ వాల్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన బడ్జెట్ సమావేశంలో పాల్గొన్నారు. పట్టణంలోని భారత్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సంత్ సేవా లాల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

*నర్సంపేట, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*

మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసినందుకు ఏబీవీఎఫ్ పక్షాన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి ఆశలతో ఎదురు చూస్తున్న నిరుద్యోగుల కోసం ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీ నెరవేర్చడం కోసం నిరుద్యోగ యువతి యువకులా కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఇచ్చిన హామీ గురువారం తెలంగాణ రాష్ట్ర వ్యాపంగా 11064.ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశం(ఐఏఎస్)కి, ఎడ్యుకేషన్ డైరెక్టర్ దేవి సేన(ఐఏఎస్)లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రశాంత్, వినయ్, ప్రమోద్, కార్తీక్, కుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేలా కృషి చేస్తా

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*

జర్నలిస్టుల సమస్యలపై మార్చి 5న సీఎం రేవంత్ మీటింగ్ నిర్వహించనున్నారని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పదవీ బాధ్యత స్వీకరించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ హైదరా బాద్‌కు నలు వైపులు జర్నలిస్టులకు ఇండ్ల జాగాలు ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు. జవహర్‌లాల్ సొసైటి కేస్ క్లియర్ అయిన గత ప్రభుత్వం ఇవ్వలేదు. ఆ విషయం అల్లం నారాయణ కూడా ఒప్పు కున్నారని తెల్పి చెప్పారు. హెల్త్ కార్డులు పనిచేసేలా సీఎంతో మాట్లాడు తున్నారు. అవాస్తవాలు మాట్లాడితే ఎవరు ఒప్పుకోరు. సోషల్ మీడియా పెద్ద ప్రమా దకరంగా మారిందని, జర్నలిస్టుల ప్రమాణాలు పెంచు తామని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.



# న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :*



త్వరలో ప్రారంభం కానున్న న్యూ ఇండియా లిటరసి కార్యక్రమాన్ని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో న్యూ ఇండియా లిటరసి ప్రోగ్రాం ప్రారంభంపై గురువారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ఐఎల్‌పీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 15సంవత్సరాల పైన వయసుగల నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలని అన్నారు. అక్షరాస్యతను పెంపొందించడం, క్రిటికల్ లైఫ్ స్కిల్స్, వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి పర్చడం, ప్రాథమిక విద్య చదువు కొనసాగించేలా చూడడం వంటి ఐదు ప్రధాన అంశాలను ప్రామాణికంగా తీసుకొని ఇంటింటికి సర్వే నిర్వహించి జిల్లాలో 15సం.పైబడిన 19,808మందిని గుర్తించడం జరిగిందని, యూడైస్ యాప్ ద్వారా వారి వివరాలు నమోదు చేసి ఆన్‌లైన్ ద్వారా బోధన తరగుతుల నిర్వహించామని సూచించారు. అంతేగాకుండా వారికి పరీక్ష నిర్వహించి అందులో ఉత్తీర్ణులైన వారిని అక్షరాస్యులుగా గుర్తించి సర్టిపికెట్ అందచేయబడుతుందని తెలిపారు. అక్షరాస్యులు కానివారు నేరుగా మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చునని, ఈ స్కీం ప్రధానంగా బోధన, అభ్యాసం కోసం స్వచ్ఛందంగా అందించే సేవలపై ఆధారపడి ఉంటుందని, వలంటీర్లు కూడా యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో డీఈవో వాసంతి, డీఆర్‌డీవో కౌసల్య, జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా ఎస్టీ సంక్షేమ అధికారి సౌజన్య, జిల్లా బీసీవెల్ఫేర్ అధికారి పుష్పలత, డీఐఓ మాధవరావు, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ పాల్గొన్నారు.

# అంబాసిడర్లు ఓటర్ల నమోదుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :*

క్యాంపస్ అంబాసిడర్లు ఓటర్ల నమోదుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్‌పి.ప్రావీణ్య పేర్కొన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో క్యాంపస్ అంబాసిడర్‌గా గుర్తించిన విద్యార్థిని విద్యార్థులతో జరిగిన ఓటర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొని ఓటర్లలో సమర్థవంతంగా చైతన్యం కల్పించుటకు పలుసూచనలు చేశారు. కాలేజీలో బృందాలుగా ఏర్పడి అర్హులైన ప్రతీ ఒక్కరిని ఓటర్ అవగాహనతోపాటు 18 సంవత్సరాలు పూర్తయిన యువతీ యువకులు ఇప్పటి వరు ఓటరు గుర్తింపు కార్డు నమోదు చేయ నట్లయితే ఫామ్ 6ద్వారా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించా లన్నారు. కాలేజీ పరిసర ప్రాంతాల్లో విద్యార్థిని విద్యార్థులు ప్రజలు ఎక్కు వగా సంచరించు ప్రాంతాలైన బస్‌స్టేషన్, రైల్వేస్టేషన్, మార్కెట్ పరిస రాలలో ఫ్లాష్‌మాబ్, స్కిట్ తదితర వినూత్న కార్య క్రమాల ద్వారా ఓటర్లలో అవగాహన కల్పించి ఓటరు శాతాన్ని పెంచే విధంగా ప్రజల్లో చైతన్యం కల్పించా లన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల సురక్షిత, భద్రతపై ఓటర్లలో అవగాహన కల్పించాలన్నారు. గత ఎన్నికల్లో పోలింగ్‌శాతం తగ్గుటకు అర్బన్ యూత్ కారణమని, తక్కువ ఓటింగ్‌జరిగిన పోలింగ్




కేంద్ర ప్రాంతంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రానున్న లోకసభ ఎన్నికల్లో ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా ప్రజల్లో యువకుల్లో చైతన్యం కల్పించాలన్నారు. సమావేశంలో స్వీప్ నోడల్ ఆఫీసర్, జిల్లా ఎస్సీ సంక్షేమశాఖ అధికారి బాలకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ శ్రీనివాస్‌రావు, జిల్లాలోని డిగ్రీ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్‌టీపీ నిర్మాణ పనులను ప్రారంభించాలి

**-నగర మేయర్ గుండు సుధారాణి**

*వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :*



ఎస్‌టీపీ (మురుగునీటి శుద్ధీకరణ కేంద్రం) నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. గురువారం బల్దియా పరిధి నగర మేయర్ ప్రాతినిథ్యం వహిస్తున్న 29వ డివిజన్ రామన్నపేటలో బల్దియా సహకారంతో ఆస్కి ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయనున్న ఎస్‌టీపీ నిర్మాణ స్థలాన్ని మేయర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏర్పాటు చేయుటకు ఆస్కి ప్రతినిధులకు తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ అమృత్ పథకంలో భాగంగా రామన్న పేట ప్రాంతంలో పైలెట్ బేస్‌గా ఎస్‌టీపీని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ముంబైకి చెందిన అగ్రో మార్ఫ్ టెక్నాలజీ సొల్యూషన్స్ వారు ఆల్గే బేస్డ్ టెక్నాలజీతో ప్రతీరోజు 1500లీటర్ల మురుగు నీటిని శుద్ధిచేస్తారని, ఒక సంవత్సరం పాటు ట్రయల్ రన్ నిర్వహిస్తారని, ప్రక్రియ విజయవంతం ఐతే మిగతా డివిజన్‌లలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని, డ్రైనేజీ పక్కనే యూనిట్ ఏర్పాటు వల్ల మురుగునీటి సేకరణ సులభం అవుతుందని, ఆగ్రోమార్ఫ్ వారికి బల్దియా తరుపున పూర్తి సహకారం అందిస్తామని ఈసందర్భంగా మేయర్ తెలిపారు. కార్యక్రమంలో ఆస్కి ప్రతినిధులు డా.రాజ్‌మోహన్‌రెడ్డి, అవినాష్, ఓంప్రకాష్, ఆగ్రో మార్ఫ్ ప్రతినిధి డా.ఆకాంక్ష, అగర్వాల్, స్థానికులు షఫీ, శ్రీరాముల సురేష్ పాల్గొన్నారు.

# సమాజంలో గౌరవప్రదమైనది అధ్యాపక వృత్తి

**-కేయూ వీసీ ఆచార్య టి.రమేష్**

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :*

సమాజంలో గౌరవప్రదమైన, ఆదర్శవంతమైన వృత్తి ఒక్క అధ్యాపక వృత్తికే చెందుతుందని అందుకే తల్లిదండ్రుల తరువాత గురువుకు అంత ప్రాధా న్యత ఉన్నదని కేయూ ఉపకులపతి ప్రొ.తాటికొండ రమేష్ అన్నారు. గురువారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.బన్న ఐలయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఫ్యాకల్టీ క్లబ్ కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజు అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో వైస్‌ఛాన్సలర్ రమేష్ మాట్లాడుతూ అధ్యాపకునికి రిటైర్మెంట్ అనేది ఉండదని, నిరంతరం విద్యార్థిగానే ఉంటారన్నారు. విశ్వవిద్యాలయంలో సీనియర్ ఆచార్యులు రోజురోజుకు తగ్గిపో తున్నారని, ఐతే ఉద్యోగ విరమణ చేసినప్పటికీ యూనివర్సిటీకి కావాల్సిన సహాయ సహకారాలు సూచనలు ఎప్పటికప్పుడు అందించాలన్నారు. కార్యక్రమంలో కేయూ రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, ప్రొ.మల్లికార్జున్‌రెడ్డి, వాజ్దేవరెడ్డి, డా.భిక్షపతి, డా.శేషు, డా.శ్రీలత ప్రసంగించారు. అనంతరం ఫ్యాకల్టీ క్లబ్ ఆధ్వర్యంలో గజమాలతో కేయూ వీఈ అన్నివిభాగాల అధ్యాపకులు ఆచార్య బన్న ఐలయ్యను ఘనంగా సత్కరించారు. కార్యక్ర మంలో పీఆర్వో ఆదిరెడ్డి, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.







# ఆస్తిపన్నుపై 90శాతం వడ్డీ మాఫీ

**-బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ ప్రావీణ్య**

*వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :*



ఆస్తిపన్నుపై 90శాతం వడ్డీ మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులుజారీ చేసిందని బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ పి.ప్రావీణ్య తెలిపారు. మున్సిపాలిటీల్లో ప్రాపర్టీ ట్యాక్స్ బకాయిలపై విధించిన వడ్డీలో 90శాతం మాఫీ చేస్తూ ఎంఏయుడీ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఉత్తర్వులు జారీచేశారని, 2023-24ఆర్థిక సంవత్సరానికిచెందిన వడ్డీ మాఫీ 90శాతం చేస్తున్నట్లు మిగతా పదిశాతం వడ్డీని వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌లో భాగంగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. జీవో జారీకి ముందు ప్రస్తుత ఆర్థికసం.లో 2024 మార్చి వరకు వడ్డీతో సహా మొత్తం ఆస్తి పన్ను బకాయిలు చెల్లించిన పన్ను చెల్లింపు దారులందరికి కూడా ఈ స్కీమ్ వర్తిస్తుందని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెల్లించిన 90శాతం వడ్డీ భవిష్యత్ బిల్లులో సర్దుబాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సదవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# కేయూ నూతన పరిపాలన అధికారుల నియామకం

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :*



కేయూ నూతన పరిపాలన అధికారులను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీచేశారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా కెమిస్ట్రీ విభాగ ఆచార్యులు ఆచార్య ఎస్.జ్యోతి, ఆచార్య బన్న ఐలయ్య పదవి విరమణతో ఈ ఖాళీ ఏర్పడింది. అకాడమిక్ ఆడిట్ డీన్‌గా కెమిస్ట్రీ విభాగ ఆచార్యులు ఆచార్య జి.హనుమంతు, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా సోషియాలజీ విభాగ ఒప్పదం అధ్యాపకులు డాక్టర్ పుల్లా రమేష్, ఆచార్య జి.హనుమంతు, అకాడమిక్ డీన్ కావడంతో ఈ ఖాళీ ఏర్పడింది. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు వీరిని అభినందించారు.


# విజయసంకల్ప సభ స్థలిని ఏర్పాట్లు పరిశీలన

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :*

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మార్చి 1వ తేదీన సాయంత్రం పోస్టాఫీస్‌వద్ద జరగబోయే విజయసంకల్ప సభ ప్రాంగణ స్థల ఏర్పాట్లను వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పరిశీలించారు. ఆయనతోపాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, జిల్లా కార్యదర్శి గడల కుమార్, ఎస్సీమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసి రాజు, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు కందిమళ్ల మహేష్, బీజేపీనాయకులు అంకాల జనార్ధన్, అపురూప రజనీష్, బరుపటిసాయి, వీరస్వామి ఉన్నారు.



# జనగామ వార్త



# ప్లాస్టిక్ వాడకంపట్ల అనర్థాలను విద్యార్థులు సమాజంలో వివరించాలి

**-డీఈవో కె.రాము**

*జనగామ టౌన్, ఫిబ్రవరి29 ప్రభాతవార్త :*

విద్యార్థులు వారి వారి సమాజంలో ప్లాస్టిక్ వాడకంపట్ల అనార్థలను వివరిస్తూ తగ్గించే ప్రయత్నం చేయాలని డీఈవో కె.రాము సూచించారు. జనగామ జిల్లాస్థాయి డ్రామా, మోనో యాక్షన్ పోటీలను ఎన్‌జీసీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ఏకశిల బీఈడీ కళాశాలలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో మొత్తం 30పాఠశాలల నుంచి రెండువందలమంది విద్యార్థులు పాల్గొని ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈవో కె.రాము హాజరై విద్యార్థుల ప్రదర్శనను తిలకించి అనంతరం వారికి బహుమతులను అందచేశారు. ఈకార్యక్రమానికి స్టేట్ ప్రాజెక్టు ఆఫీసర్ విద్యాసాగర్ హాజరై విద్యార్థుల ప్రతిభాపాటవాలను తిలకించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డీఈవో కె.రాము మాట్లాడుతూ సింగిల్‌యూస్ ప్లాస్టిక్ వాడకూడదని, దానిని వాడడం వలన వచ్చే అనర్థాలను విద్యార్థులు డ్రామా ప్రదర్శన ద్వారా చక్కగా ప్రదర్శించారని విద్యార్థులను



అభినందించారు. అలాగే ఇలాంటి కార్యక్రమాలు విద్యార్తులు సమాజంలోకి తీసుకెళ్లి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే ప్రయత్నం చేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం అనర్థాలను తెలియచేస్తూ సింగిల్‌యూస్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని, ప్రత్యామ్నాయ పదార్థాలపైన దృష్టిసారించాలని తెలిపారు. విద్యార్థులు నిర్వహించిన డ్రామా, మోనో యాక్షన్ పోటీలలో బహుమతులను గెల్చుకున్నారు. డ్రామాపోటీలో ప్రథమ బహుమతిని రఘునాథపల్లికి చెందిన కేజీబీవీ స్కూల్, ద్వితీయస్టేషన్‌ఘన్‌పూర్ కేజీబీవీ, తృతీయ బహుమతి సింగరాజుపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులుగెల్చుకోగా, మోనో యాక్షన్ పోటీలో ప్రథమ బహుమతిని లింగాలఘణపురం కేజీబీవీ స్కూల్, ద్వితీయ దేవరుప్పుల కేజీబీవీ, తృతీయ బహుమతిని స్టేషన్‌ఘన్‌పూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు గెల్చుకున్నారు. కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ బి.శ్రీనివాస్, ఏసు రమేష్, జీసీడీవో గౌసియాబేగం, రామరాజు, నవీన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ పౌరుడు దేశ, గ్రామీణ సంస్కృతిని అలవర్చుకోవాలి

**-ఆర్ఎస్ఎస్ అఖిలభారత కార్యకారిణి సభ్యులు బాగయ్య**

*జనగామ టౌన్, ఫిబ్రవరి29 ప్రభాతవార్త :*




భారతదేశంలోని ప్రతీ పౌరుడు దేశ, గ్రామీణ సంస్కృతిని అలవర్చుకోవాలని ఆర్ఎస్ఎస్ అఖిలభారత కార్యకారిణి సభ్యులు బాగయ్య సూచించారు. జనగామ జిల్లాకేంద్రంలోని కళ్లెం రోడ్డులో వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆర్ఎస్ఎస్ జనగామ జిల్లా కార్యాలయం (వివేకానంద సేవా సదన్)ను గురువారం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ జనగామ జిల్లా అధ్యక్షుడు అలువల రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ అఖిలభారత కార్యకారిణి సభ్యులు బాగయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో యువత అనేక పాశ్చాత్య సంస్కృతి అలవర్చుకోవడం వలన అనేక అనర్థాలు పెరుగుతున్నాయని, అందుకోసం ప్రతీ పౌరుడు విద్యార్థి దశ నుంచే గ్రామీణ భారతీయ సంస్కృతిని ఆచరించేలా తల్లిదండ్రులు ప్రముఖపాత్ర వహించాలని తెలిపారు. అదేవిధంగా జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన వివేకానంద సేవా సదన్ ద్వారా జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి హిందూ సంస్కృతిని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షులు మంచాల రవీందర్, ఏబీవీపీ ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ చింతకింది సంతోష్, హిందూవాహిని జిల్లా కార్యదర్శి కంచర్ల పవన్‌కళ్యాణ్, జనగామ జిల్లా ఆర్ఎస్ఎస్, బీజేపీ, ఏబీవీపీ, భజరంగ్‌దళ్, హిందూవాహిని జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపటి విజయసంకల్పయాత్రను దిగ్విజయం చేయాలి

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి**

*లింగాలఘణపురం, ఫిబ్రవరి29 ప్రభాతవార్త :*




మార్చి 1న జనగామ జిల్లాలో జరిగే విజయసంకల్పయాత్రను దిగ్విజయం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి కోరారు. లింగాల ఘణపురం మండలం నెల్లుట్ల గ్రామపరిధిలో గల బీజేపీ జిల్లా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్.రెడ్డి, అసెంబ్లీ ప్రభారి వీరారెడ్డితో కలిసి బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి మాట్లాడుతూ మార్చి 1న ఉదయం 11గంటలకు జనగామ చౌరస్తాలో విజయసంకల్ప సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ సభకు కేంద్రమంత్రివర్యులు నారాయణస్వామి, సామాజిక న్యాయ సాధికారిక మంత్రివర్యులు, బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రివర్యులు ఈటెల రాజేందర్ హాజరవుతారని, ఈ సభను జనగామ నియోజకవర్గ ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఈసందర్భంగా వారు కోరారు. సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షులు వారణాసి పవన్‌శర్మ, శివరాజ్‌యాదవ్, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, దేవర ఎల్లయ్య, యువమోర్చ అధ్యక్షులు నరసింహారెడ్డి, వల్లాల వెంకటేశ్, రూరల్ అధ్యక్షులు మహేష్, పెద్దోజు జగదీష్, రాజునాయక్ పాల్గొన్నారు.

## క్రీస్తుజ్యోతి కళాశాలలో ముగిసిన అమేజాన్ టెక్నికల్ ట్రెయినింగ్

*జనగామ రూరల్, ఫిబ్రవరి29 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా యశ్వంతాపూర్‌లోని క్రీస్తుజ్యోతి కళాశాలలో గత మూడు వారాలుగా జరుగుచున్న అమేజాన్ టెక్నికల్ ట్రెయినింగ్ గురువారంతో ముగిసింది. ఈ టెక్నికల్ ట్రెయినీస్ అమేజాన్ ఏడబ్ల్యుఎస్ క్లౌడ్ కంప్యూటింగ్, సాఫ్ట్‌స్కిల్స్‌లో కళాశాల ఆఖరి సంవత్సరం విద్యార్థులకు తర్ఫీదునిచ్చారు. సాఫ్ట్‌స్కిల్స్ ట్రెయినీ అయిన ఉదయ్, శ్రీనివాస్ కులకర్ణి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలకు తగిన విధంగా తర్ఫీదును అందించారు. ఈ ట్రెయినింగ్‌కు మెంటార్స్‌గా జి.సరిత, వై.నీలిమ, యు.మీన, పి.అర్చన వ్యవహరించగా కళావాల ట్రెయినింగ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ టి.అషర్ విద్యార్థులను మొదటి నుంచి ప్రోత్సహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి అన్ని విభాగాల నుంచి ఎన్నికైన 103మంది విద్యార్థులు తమ ట్రెయినింగ్‌ను పూర్తిచేసుకుని ఉద్యోగ అవకాశాలకు కావాల్సిన నైపుణ్యతను సాధించారని తెలియచేశారు. ఐసీటీ రిలేషన్ షిప్ మేనేజర్ షేక్ గౌస్‌పాషాను తమ కళాశాలలో ట్రెయినింగ్ నిర్వహించినందుకు అభినందించారు. అదేవిధంగా కళాశాల డైరెక్టర్ డి.విజయపాల్‌రెడ్డి విద్యార్థులను, మెంటార్స్‌ను, టీపీవోను ట్రెయినీస్‌ను అభినందించారు.

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీచేసిన ఏసీపీ

*దేవరుప్పుల, ఫిబ్రవరి29 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను గురువారం వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ స్థానిక ఎస్ఐ చెన్నకేశవులుకు నేర విభాగం, పెండింగ్ కేసులు, ప్రమాదాల నివారణ, సిబ్బందికి తగు సూచనలు చేశారు.



## వావిలాల జడ్పీహెచ్ఎస్‌లో స్వయం పరిపాలన దినోత్సవం

*పాలకుర్తి, ఫిబ్రవరి29 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం వావిలాల జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులై చక్కగా బోధించారు. పాఠశాల హెచ్ఎం పోతుగంటి నర్సయ్య అధ్యక్షత జరిగిన సమావేశంలో బాబయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో డీఈఓగా ఎండి.అస్లాం, ఎంఈఓగా సత్రిక, హెచ్ఎంగా ఎన్.రాజు, ఉపాధ్యాయులుగా అక్షయ, కళ్యాణి, సూర్రఇనత, దీక్షిత, వేణు, విశ్వేశ్, లిఖిత, రితిక, ప్రవీణ్, శ్రీజ, రాజశేఖర్, అమూల్య, మేఘమాల, జస్వంత్, సంగీత్, శరత్, అభిలాష్, సుశాంత్ పాల్గొన్నారు. ఉపాధ్యాయులు సదానందం, వరప్రసాద్, సోమానినాయక్, సోమ మల్లయ్య, కొండయ్య, సుగుణదేవి, రజిత, రాజ్‌కుమార్, యాకన్న పాల్గొనగా, జడ్జిలుగా సోమ మల్లయ్య, సుగుణదేవి, వరప్రసాద్ వ్యవహరించారు.

## బడి పిల్లలే బడి పంతుళ్లు అయిన వేళ

*తరిగొప్పుల, ఫిబ్రవరి29 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి చక్కని బోధన చేశారు. డీఈవోగా లావుడ్య రాజేష్‌నాయక్, ప్రధానోపాధ్యాయురాలుగా కర్ణకంటి వైష్ణవి, ఉపాధ్యాయులుగా హర్ష, మోసెస్, సతీష్, శిరీష, అంజలి, వైష్ణవి, హారిక, పవన్, రిషిత వ్యవహరించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.రామ్‌చందర్, డాక్టర్‌సర్వేపల్లి రాధాకృష్ణన్ గుర్తుచేసి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌర విద్యార్థులు అని చిన్నతనం నుంచే కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు అభినందనలు తెలియచేసి బహుమతులను అందచేశారు. పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి మోదీ నాయకత్వాన్ని బలపర్చాలి

**-కాగజ్‌నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్**

*నర్సంపేట, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*



పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి మోదీ నాయకత్వాన్ని బలపర్చాలని కాగజ్‌నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలని, ధర్మబద్ధమైన మోదీ పాలన కావాలో, అవినీతి, దోపిడిమయమైన కాంగ్రెస్ పాలన కావాలో ప్రజలు తేల్చుకోవాలని బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విజయసంకల్ప సభలో భాగంగా గురువారం నల్లబెల్లి మండలంలో కాకతీయ భద్రకాళీ క్లస్టర్ విజయసంకల్ప బస్సు యాత్ర నర్సంపేట నుంచి నల్లబెల్లి, మల్లంపల్లి మీదుగా ములుగు, భూపలపల్లి, పరకాల వరకు సాగును. ఈ యాత్రకు ముఖ్య అతిథిగా కాగజ్‌నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌తో పాటు కాకతీయ క్లస్టర్ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు, కాకతీయ క్లస్టర్ యాత్ర ప్రముఖ చాడ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పాల్వాయి హరీష్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి మోదీ నాయకత్వాన్ని బలపర్చాలని అన్నారు. 370 ఆర్టికల్‌ను రద్దు చేసి కాశ్మీర్‌ను భారతదేశంలో అంతర్భాగం చేసిన ఘనత నరేంద్రమోడీదని తెలిపారు. జాతీయ రహదారులు, వెలుగుతున్న లైట్లు, ఐదు కేజీల బియ్యం, ఉపాధిహామీ పనులు, సిమెంట్ రోడ్లు, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోనే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్లస్టర్ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు మాట్లాడుతూ మూడు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ఎలా అధికారం చేపడుతుందని ఎద్దేవా చేశారు. హిందువుల రామమందిర నిర్మాణం 500 సంవత్సరాల కల నరేంద్రమోది నాయకత్వంలో సహకారమైందన్నారు. కుంభకోణాల పార్టీ కాంగ్రెస్‌కు ఓటు వేసి వృదా చేసుకోవద్దన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అధిక స్థానాలను కైవసం చేసుకుంటుందన్నారు. కేంద్రంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు.

**పిల్లల భవిష్యత్ కోసం మోడి రావాలి.....**

కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తోందని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. తెలంగాణలో జాతీయ రహదారులు, రైల్వే మార్గాలు మంజూరు చేసిందన్నారు. ఇంటింటికి మరుగుదొడ్లు నిర్మించిన ఘనత కేంద్ర ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలన్నింటిలో కేంద్ర ప్రభుత్వ వాటా ఉన్నదన్న విషయాన్ని ప్రజలందరు గమనించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ గానీ, బిఆర్ఎస్ పార్టీ గానీ వాళ్ల కుటుంబాల కోసం ఆలోచన చేస్తాయే తప్ప దేశం కోసం, ప్రజల బాగు కోసం ఆలోచించదని తెలిపారు. ఆర్థిక వ్యవస్థ, అభివృద్ధి, నేషనల్ హైవేస్, విమానాశ్రయాల నిర్మాణం ఇలా అన్నింట్లోనూ మనం ముందంజలో ఉన్నామని చెప్పారు. మోడీ మళ్లీ అధికారంలోకి రావాలి. భారతదేశం వికసించాలని విజయ సంకల్ప యాత్ర చేస్తున్నట్లు రవికుమార్ చెప్పారు. సంకల్పంతో మరోసారి మోడిని ప్రధాని చేయాలని ప్రధానిని చేసుకుందామని పిలుపునిచ్చారు. మన పిల్లల భవిష్యత్, దేశ భవిష్యత్ కోసం మోడిని మరోసారి గెలిపించుకోవాలని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పిలుపునిచ్చారు. బిజెపి మూడోసారి కేంద్రంలో తిరుగులేని మెజార్టీతో అధికారంలోకి రావాలనే సంకల్పంతో ప్రజలకు కేంద్రం అందిస్తున్న సంక్షేమ పథకాలని వివరించాలని విజయ సంకల్ప యాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దేశ ప్రజలందరి మనసులో మోడి మళ్లీ రావాలని ఉందని చెప్పారు. తెలంగాణలో బిజెపి 12 నుండి 15 ఎంపీ సీట్లకు పైగా గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో చేయలేని ప్రగతిని, ప్రపంచ గుర్తింపును 10 ఏళ్లలోనే ప్రధాని మోడి చేసి చూపించాలని పేర్కొన్నారు. విజయ సంకల్ప సభ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఎడ్ల అశోక్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు, నర్సంపేట కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహులు, డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మల్యాల వినయ్‌కుమార్‌గుప్తా, టౌన్ ప్రెసిడెంట్ బాల్నె జగన్, నర్సంపేట మున్సిపల్ కౌన్సిలర్లు, నల్లబెల్లి మండల నాయకులు, రాష్ట్ర, జిల్లా మండల నాయకులు, ఎమార్పిఎస్ నాయకులు, పలుమోర్చా నాయకులు, బిజెపి కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేశారు.




## హరికృష్ణ గౌడ్ మృత దేహానికి నివాళులర్పించిన మోకు దెబ్బ రమేష్ గౌడ్

*నర్సంపేట, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*



నర్సంపేట మండలం రాజుపేట గ్రామంలో తండ హరికృష్ణ గౌడ్ అనారోగ్యంతో గురువారం మరణించడం జరిగింది. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హరికృష్ణ గౌడ్ పార్థీవ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కీ.శే. హరికృష్ణ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల సాంబయ్య గౌడ్, కక్కెర్ల యాదగిరి గౌడ్, రాజుపేట అధ్యక్షులు, కార్యదర్శులు గొల్లపెల్లి సురేష్ గౌడ్, తడుక శ్రీనివాస్ గౌడ్, జగిత్యాల ఈఓ పిఆర్డి తండ జగదీశ్ గౌడ్, అనంతుల రమేష్ గౌడ్, మదూరి యాదగిగౌడ్, తండ శ్రీధర్ గౌడ్, సారంగపాణి గౌడ్, లింగాల అనిల్ గౌడ్, వడ్లకొండ సతీష్ గౌడ్, వడ్లకొండ సంతోష్ గౌడ్, ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ ఇవ్వకుంటే బిజెపిని ఓడిస్తాం

**-మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పిడమర్తి రవి,**

*నర్సంపేట, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ ఇవ్వకుంటే బిజెపిని ఓడించి ఇంటికి సాగనంపుతామని మాదిగ మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. మాదిగల జోడో యాత్రలో భాగంగా శుక్రవారం నర్సంపేట పట్టణంలో అంబేద్కర్ సెంటర్‌లోనని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఈ సందర్భంగా డా. పిడమర్తి రవి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీని ఓడించడం మాదిగలకే సాధ్యమని మాదిగల డప్పు సాక్షిగా ఓడిస్తామని అన్నారు. వర్గీకరణ హామీని నిలబెట్టుకొని బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్రంలో పుట్టగతులు లేకుండా చేస్తామని అన్నారు. సబ్బండ వర్గాలకు అవసరం లేని ఎన్నో బిల్లులను పార్లమెంటు ద్వారా ప్రవేశపెట్టలేదని ఇది కేవలం కార్పొరేట్ అగ్రకులస్తుల కోసం పనిచేసే పార్టీ మాత్రమేనని అలాంటి బిజెపిని రాష్ట్రం నుంచి తరమేయల్సిన బాధ్యత బిజెపి హామీలను నమ్మి ఓటు వేసిన మాదిగలు మళ్లీ ఓటు ద్వారానే ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కావాలంటే బిజెపి పార్టీని ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు తాల్ల సునిల్, నర్సంపేట డివిజన్ అధ్యక్షులు నర్మెట యాదగిరి, ఉపాధ్యక్షులు మొలుగూరి స్వామి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు తడుగుల అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన రంజిత్‌రెడ్డి

*నెక్కొండ, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*

నెక్కొండ మాజీ వైస్ ఎంపిపి రావులపల్లి అజయ్‌కుమార్ కుమార్తె వివాహానికి పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, కొల్లి వెంకటసుబ్బారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి, దీక్షకుంట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేర్గు కుమారస్వామి, పులి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటరు జాబితాను ఆమోదించాలి

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*



గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటింగ్ వేయడం కోసం డిగ్రీ పూర్తి చేసిన ఓటర్లు ఆన్‌లైన్‌లో అప్లే చేయడం జరిగింది. కానీ కొందరి జాబితాలను ప్రభుత్వం ఆమోదం తెలపలేదని, అప్లే చేసిన తరువాత వారి అప్లికేషన్ నంబర్ డిస్ప్లే కావడం లేదని, వెబ్సైట్‌లో చూపించడం లేదని అధికారులు అంటున్నారని పీఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. సమస్యలను త్వరగా పరిష్కారం చేయాలని అన్నారు. ఇలాంటి సమస్యలతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 500 ఓటర్లు ఉన్నారని ఆయన అన్నారు. ఈ అప్లికేషన్స్ బూత్ లెవల్ ఆఫీసర్స్ వద్ద పెండింగ్లో ఉన్నాయని త్వరగా పరిష్కారం చేసి ఫైనల్ లీస్ట్‌లో చేర్చాలని అన్నారు.

## నెక్కొండ మండలంలో ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ విజయవంతం

*నెక్కొండ, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టెన్త్ టాలెంట్ టెస్ట్ మోడల్ స్కూల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బానోతు వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఈ టెన్త్ టాలెంట్ టెస్ట్ విద్యార్థుల్లో బోర్డు ఎగ్జాం పట్ల ఉన్న భయాన్ని పోగొట్టడానికి అలాగే వారి సృజనాత్మకతను వెలికితీయడానికి ఉపయోపగడుతుందని అన్నారు. కావున విద్యార్థులందరు నిరంతరం చదువుతూ పోరాడు చదువుకై పోరాడు నినాదంతో ముందుకు సాగుతున్న ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్న టెన్త్ టాలెంటేషన్ విజయవంతగా సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో స్వయంపరిపాలన దినోత్సవం

*నెక్కొండ, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*

మం డల కేంద్రంలోని జడ్పిహె చ్ఎస్ పాఠశాలలో స్వయంప రిపాలన దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించి నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు తెలిపారు. ఈ వేడుకల్లో డీఈవోగా లావుద్య బిందు, ఎంఈవోగా లావుద్య స్రవంతి, హెచ్ఎంగా బట్టు నిఖిల్‌వర్మ, పీడీలుగా జాటోతు శ్యామల, మేడిద అరుణన, ఉపాధ్యాయులుగా 26మంది విద్యార్థులు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల బృందం అభినందించి బహుమతులను ప్రధానం చేశారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*



విద్యా ర్థులు పాఠశాల కళాశాల స్థాయి నుండి చదివులతో పాటు క్రమశిక్షణ అలవర్చు కోవాలని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి అన్నారు. మండల కేనంరదంలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలన్నారు. విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు ముందుండాలన్నారు. ప్రతి విద్యార్థి తమ లక్ష్యాన్ని ఎంచుకొని చదవాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండెం కరుణాకర్‌రెడ్డి, జక్కుల జగదీశ్వర్, మేడి రమేష్‌గౌడ్, వల్ల వేణు, వైనాల రాజు, దామెర గణేషన, కొండపర్తి కృష్ణమోహన్, పొన్నం రమేష్, ఆరె రాజు, విష్ణు, బాలరాజు, కళ్యాణ్, నవీన్, వెంకటేశ్వర్లు, వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# కాలగర్భంలోకి కాకతీయుల శివాలయం

**-ఆదరణ లేక శిథిలమవుతున్న ఆలయం**

**-ఒకే చోట శైవత్వం..వైష్ణత్వం కలిగిన మహాలయం**

**-గడిపల్లిలో వెలుగులోకి ఐదవ శతాబ్దం నాటి పురాతన ఆలయం**

*రేగొండ, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*

ఆదరణ లేక కాకతీయుల కాలం నాటి శివాలయం కాలగర్భంలో కలిసిపోతున్నది. క్రమంగా ఆలయం శిథిలావస్థకు చేరుకుంటుంది, ఐదవ శతాబ్దంలో కాకతీయులు నిర్మించిన ఈఆలయం ఎంతో మహిమాత్మనియమైనదని ఇక్కడి ప్రజలు చెబుతున్నారు. ఒకే చోట శైవత్వం..వైష్ణత్వం కలిగిన ఎంతో విశిష్టత కలిగినది ఈఆలయం. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలకేంద్రం గడిపల్లి శివారులో కాకతీయుల కాలంలో ఈఆలయం నిర్మితమైందని చరిత్రకారులు చెబుతున్నారు. రాతి కటట్డంతో వెలిసిన ఆలయానికి తూర్పువైపు ద్వారం ఉన్నది. ఆలయం బయట శివలింగాన్ని,



మంచి విగ్రహాలను ప్రతిష్టించారు. ఆలయంలో లక్ష్మీ నారాయణుడు, సూర్య భగవానుడు, రాముని విగ్రహాలు, ద్వారానికి ఎదరుగా హన్మంతుని విగ్రహం కొలువై ఉన్నాయి. ఇంత అధ్భుతమైన రాతి స్థంబాలతో నిర్మించిన కళా సంపద రక్షణకు నోచుకోవడం లేదు. పాలకుల నిర్లక్ష్యం అధికారుల అలసత్వం మూలంగానే ఈఆలయం ధూపదీప పైవూద్యానికి దైరమైందని ప్రజలు అనుకుంటున్నారు. ఈఅరుదైన ఆలయాన్ని అభివృద్ధి చేసి నిత్యం పూజలు అందుకునే విధంగా ధూపదీప నైవూద్యం కల్పించాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

-చారిత్రక కట్టడాన్ని అభివృద్ధి చేయాలి..

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ప్రభుత్వం చారిత్రక కట్టడాలను రక్షించాలని నిర్ణయం చేసింది. రామప్ప ఆలయం చుట్టు 10కిలోమీటర్ల పరిధిలో ఉన్న కాకతీయులు కట్టిన ఆలయాలు అభివృద్ధి చేయాలని ప్రొటక్షన్ మాన్యుమెంట్స్ జాబితాలో చేర్చారు. కానీ పది కిలోమీటర్ల అవతల ఉన్న ఇలాంటి ఆలయాలకు ఆ జాబితాలో చోటు లేదు. దీంతో మండలకేంద్రంలోని గడిపల్లిలో ఉన్న ఈఆలయానికి గుర్తింపు దక్కలేదు. గత పాలకులు కూడా పట్టించుకోకపోవడం ఈఆలయం కాలగర్భంలో కలిసిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకొని అరుదైన ఆలయాన్ని చారిత్రక కట్టడాల రక్షణ జాబితాలో చేర్చి అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

-శివరాత్రి వేడుకలకు సిద్ధం చేయాలి..

మార్చి నెల 8వ తేదీన శివరాత్రి వేడుకలు జరుగనున్నాయి. ఈక్రమంలో ఇక్కడ చుట్టుపక్కల ఉన్న భక్తులు ఈఆలయాన్ని అభివృద్ధి చేయాలని, ఈశివరాత్రికి వేడుకలు జరిగేలా చూడాలని కోరుతున్నారు. భక్తులకు కనీస వసతులు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించి జిల్లాలో శైవత్వం..వైష్ణవత్వం ఒకే చోట ఉన్న ఏకైక ఆలయాన్ని అభివృద్ధి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఉద్యోగ విరమణ కార్మికునికి సన్మానం

*భూపాలపల్లి, ఫిబ్రవరి29, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గనిలో ఉద్యోగ విరమణ కార్మికులను ఏఐటియుసి ఫిట్ సెక్రటరి దోర్నాల తిరుపతి ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ చేసిన మహేందర్‌రెడ్డి, ఆనందం, మల్లయ్య, లక్ష్మయ్య కుటుంబ సభ్యులను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి ఆసీఫ్‌పాష, జి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన మండల విద్యార్థి

*మలహర్‌రావు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*



మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన ఇందారపు లావణ్య-రవి కుమార్‌ల కుమారుడు ఇందారపు సాత్విక్ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో పాల్గొని మూడో స్థానంలో నిలిచాడు. గురువారం వరంగల్ ప్రాంతీయ వైజ్ఞానిక కేంద్రంలో ప్రశంస పత్రాన్ని అందజేశారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థి సాత్విక్‌ను తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందించారు.

## అన్నా నేను కాంగ్రెస్‌కు వెళ్తున్నా..వస్తావా నువ్వు...

*రేగొండ, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*

అన్నా నేను కాంగ్రెస్‌కి వెళ్తున్న నువ్వు కూడా వస్తావా..ఐదు సంవత్సరాలు ప్రతిపక్షంలో ఎంటే ఎట్లా అన్న. వచ్చేది స్థానిక ఎన్నికల సమయం. నువ్వు సర్పంచ్ కావాలని లేదా కనీసం ఎంపిటీసీకి పోటీ చేయాలన్న అధికార పార్టీలో ఉంటే బాగుంటుంది కదా అన్న. నైనైతే ఇప్పటికే ఎమ్మెల్యేతో మాట్లాడుకున్నాను. నువ్వు కూడా రావే అన్న. మనమందరం కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరుదాం. ఐదేండ్ల తర్వాత ఎలా ఉంటుందో తెలియదు. నియోజకవర్గాల పునర్విభజన అయితాయో కూడా తెలియదు. పెద్ద పెద్ద నాయకులే పార్టీలు మారుతున్నారు. మనలాంటి వారిని ఎవరూ అడిగారన్న. పార్లమెంట్ ఎన్నికలు వస్తున్నాయి కదా ఇప్పుడు మన అవసరం పార్టీల వారికి ఉంటుంది. ఇప్పుడైతేనే మనల్ని ఆపార్టీలోకి తీసుకుంటారు. మనవాళ్లు ఎవరన్నా ఉన్నా కూడా తీసుకురా అన్న అందరం కలిసి వెళ్దాం. ఇంకో ముచ్చట అన్న మన మాజీ ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నడాట. ఢిల్లీ పెద్దలతో చర్చలు జరుపుతున్నడాని అందరూ అనుకుంటున్నారు. వారికంటే ముందే మనం పార్టీలో చేరితే ఎక్కువ ప్రియర్టీ ఉంటుంది అన్న. మనకు ఏపని కావాలన్నా అధికార పార్టీలో ఉంటేనే లాభం జరుగుతుందన్న. నీకు తెలుసు కదా అన్న. ఆలోచించుకో అన్న. ఇలాంటి సంభాషణతోనే ఇప్పుడు నాయకుల ముచ్చట్లు నడుస్తున్నాయని మండలంలో చర్చించుకుంటున్నారు. బిఆర్‌ఎస్ పార్టీ నుండి కొంతమంది నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు రెడీ అయ్యారని చర్చ జోరుగా సగుతుంది. అయితే ఒకరికి ఒకరు ఫోన్ చేసుకొని కాంగ్రెస్ పార్టీలోకి వెళ్దామని మీరు కూడా రావాలని మాట్లాడుకుంటున్నట్లు సమాచారం.

## మెపా జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

*భూపాలపల్లి, ఫిబ్రవరి29, ప్రభాతవార్త*





జయ శంకర్ భూపాల పల్లి జిల్లా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. జిల్లా అద్యక్షులుగా పుట్ట తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా కౌటం రమేష్, ఉపాద్యక్షులుగా పడమటి నరేష్, చెక్క బాబురావు, సంయుక్త కార్యదర్శిలుగా సమ్మటి కృష్ణ, అల్లిరాజు, ఆకుల రాజ్‌కుమార్, ఆకుల రాకేష్, జిల్లా కోశాదికారిగా జోరు ఈశ్వర్, కార్యవర్గ సభ్యులుగా కొలిపాక నర్సింగరావు, కౌటం సాంబయ్య, కౌటం కమలాకర్, సలహాదారులుగా రెడ్డి ప్రణయ్ ఎన్నికయ్యారు.

## బిల్డింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*భూపాలపల్లి, ఫిబ్రవరి29, ప్రభాతవార్త*



బిల్డింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కుదుదుల వెంకటేష్ కోరారు. ఏఐటియుసి ఆద్వర్యంలో తలపెట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తలపెట్టిన అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలకాని రాజయ్య, భీముని లక్ష్మి, సమ్మయ్య, కొడుపాక లచ్చయ్య, సదయ్య, స్వామి, దేవేందర్, పోచం, పాపయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విష ప్రచారాన్ని తిప్పి కొట్టడానికే ఛలో మేడిగడ్డ

**-జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



కాళేశ్వరంపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి, ప్రజలకు వాస్త వాలను వివరించడానికి నేడు ఛలో మేడిగడ్డకు బిఆర్‌ఎస్ పార్టీ పిలువునిచ్చిందని పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌లు తెలిపారు. బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన ఎంపిలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, జడ్పీ ఛైర్మన్‌లు, డిసిసిబి ఛైర్మన్‌లు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో తెలంగాణ భవన్ నుండి కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగం అయిన మేడిగడ్డకు బయలుదేరనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల పర్యటన ఏర్పాట్లను వారితో పాటు బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బాలమల్లు, గెల్లు శ్రీనివాస్, వాసుదేవ రెడ్డి జక్కు రాకేష్, కార్యకర్తలు పరిశీలించారు.

## ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన పుట్టల వెంకటేష్

*మహాముత్తారం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*



మహాముత్తారం ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మహేందర్ కుమార్ యాదవ్‌ను గురువారం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ పుట్టల వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా ఎస్సైని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## యుపిఎస్ పాఠశాలను అప్‌గ్రేడ్ చేయాలని మంత్రికి విజ్ఞప్తి

*మహాముత్తారం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*



రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబును బోర్లగూడెం మాజీ సర్పంచ్ సుదాటి రజిత-సుగుణాకర్ రావు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా బోర్లగూడెం యుపిఎస్ పాఠశాలను హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ చేయాలని మంత్రి శ్రీధర్‌బాబుకు విన్నవించినట్లు తెలిపారు. ఈమేరకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. వారివెంట జాటోత్ రాంసింగ్ తదితరులు ఉన్నారు.

# భూకబ్జాదారుల కోరల్లో తునిక కుంట

**-మాయమవుతున్న తునికి కుంట**

**-చోద్యం చూస్తున్న అధికారులు**

*కురవి,ఫిబ్రవరి29,ప్రభాతవార్త*

మండలకేంద్రం శివారులో ఉన్న తునికికుంట వేసవిలో మూగ జీవాలకు ఎంతగానో ఉపయోగపడేదని ఇప్పుడు ఆ తునికి కుంట కబ్జాకోరుల చేతుల్లో చిక్కుకొని మాయపోతుంది. మండలకేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న లింగతండా శివారులో ఉన్న తునికికుంట శివారు భూములను రైతులు కొనుగోలు చేయడంతో చిన్నచిన్నగా కుంట అదృష్యమయ్యే దుస్థితి ఏర్పడింది. కబ్జాదారులు అట్టి భూములను పూర్తిగా కొనుగోలు చేసి కుంటను మాయం చేయాలని చూస్తున్నారని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. తునికికుంట కింద సర్వే నెంబర్ 283లో 13ఎకరాల 31గుంటలు, సర్వేనెంబర్ 284లో 13ఎకరాల 13గుంటలు ఉండగా ఆదికాస్తా మయమవుతుంది. రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తునికి కుంటను కాపాడాలని తద్వారా మూగజీవాలకు వేసవిలో నీటి సౌకర్యం లభిస్తుందని గ్రామస్థులు, రైతులు కోరుతున్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## కాంగ్రెస్ అర్బన్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా బొల్లు రాజు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఫిబ్రవరి29,ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ అర్బన్ కమిటీ కార్యదర్శిగా బొల్లు రాజును నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, పార్టీ డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి ఆదేశానుసారం పట్టణ అధ్యక్షుడు ఘనపురం అంజయ్య నియామకం చేశారు. రాజు 1991లో రాజీవ్ యూత్ క్లబ్ వ్యవస్థాపక సభ్యునిగా కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధి కోసం గత 30సంవత్సరాల నుండి పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్నందున అతన్ని నియమించడం జరిగిందన్నారు. రాజు మాట్లాడుతూ నా సేవలు గుర్తించి నాపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను తూచా తప్పకుండా నెరవేరుస్తానని అన్నారు. నా నియామకానికి సహకరించిన పార్టీ సీనియర్ నాయకులు దేవరం ప్రకాష్‌రెడ్డి, చుక్కలు ఉదయ్‌చందర్, మిట్టకంటి రాంరెడ్డి, ఎం.డి ఖలీల్, కాట భాస్కర్, పోతరాజు, పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పూలే స్ఫూర్తితో విద్యాభివృద్ధికి పాటుపడాలి

*మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి29,ప్రభాతవార్త*



సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్యాభివృద్ధికి పాటుపడాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. గురువారం టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో మార్చి 10న సావిత్రిబాయి పూలే విగ్రహవిష్కరణకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరికి విద్యను పంచడానికి ఎన్నో అవరోధాలు, దాడులను ఎదుర్కొన్న ధీరవనిత సావిత్రిబాయిపూలే అన్నారు. కేవలం విద్యకోసమే కాకుండా ఆనాడు సమాజంలో నెలకొన్న సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడాలని గుర్తుచేశారు. అలాంటి గొప్పవారి విగ్రహాలు ఎప్పటికీ స్పూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత, జిల్లా అధ్యక్షుడు మంచు శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, బొల్లం శ్రీనివాస్, బాలాష్టి రమేష్, రాచకొండ ఉపేందర్, విద్యాసాగర్, శ్రీనివాస్, అనిత, గోవర్ధన్, చిందం శ్రీనివాస్, కార్తీక్, రఫి, మోహన్, ప్రకాష్, శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు ఉస్మాన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీమంత్రి ఎర్రబెల్లి

*పాలకుర్తి, ఫిబ్రవరి29 (ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రం ఉప్పరపల్లి క్రాస్‌రోడ్‌లోగల కళ్యాణలక్ష్మీ గార్డెన్‌లో మండలకేంద్రానికి చెందిన అనుముల ఎల్లారెడ్డి కుమార్తె వివాహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, మాజీసర్పంచ్ వీరమనేని యాకాంతరావు, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కడుదుల కర్ణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువజన అధ్యక్ష పదవినుంచి ఉప్పల అనిల్ తొలగింపు

*దేవరుప్పుల, ఫిబ్రవరి29 (ప్రభాతవార్త :*



పార్టీ నియమాలను ఉల్లంఘించి నందుకు దేవరుప్పుల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పల అనిల్‌ను పార్టీ నియమ నిబంధనలు ఉల్లంఘించి నందుకు దేవరుప్పుల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవినుంచి తొలగించడం జరిగిందని యూత్‌కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు రాజేష్‌నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్‌నాయక్ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్నటువంటి యువజన కాంగ్రెస్‌నాయకులు పార్టీ నియమాలకు లోబడి పనిచేయాలని, పార్టీ సిద్ధాంతలకు కట్టుబడి పనిచేయాలని పేర్కొన్నారు.

## కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*మరిపెడ,ఫిబ్రవరి29,ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ ఆధ్వర్యంలో ఇంటింటికి కార్గో సేవలు అందుబాటులోకి వచ్చాయని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్, ఖమ్మం రిజియన్ ఏఎంటి పవన్‌కుమార్ అన్నారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో కార్గో సేవలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలకు కూడా కార్గో సేవలను ఉపయోగించుకోవచ్చన్నారు. పూర్తి వివరాలను 8121864692, 7670938727నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్‌కుమార్, వేలాద్రి, సాయిచంద్ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్‌పోలియోపై అవగాహన కార్యక్రమం

*మహబూబాబాద్,ఫిబ్రవరి29,ప్రభాతవార్త*



మార్చి 3వ తేదీన నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ విజయ్‌కుమార్ అన్నారు. గురువారం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిడిఎంఒలకు, ఎం.ఎల్.హెచ్.పిలకు, సూపర్‌వైజర్‌లకు, ఆశాలకు, అంగన్వాడి టీచర్లకు, సిస్టర్లకు పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అర్బన్ ప్రాంతంలో 21పల్స్ పోలియో బూతులు, ఒక మొబైల్ టీం ఏర్పాటు చేసి 5421మంది 5సంవత్సరాలలోపు పిల్లలకు వ్యాక్సినేషన్ చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయడమైందన్నారు. ఈ కార్యక్రమంలో వసంతరాణి, ఒబిలిశెట్టి రామకృష్ణ, డాక్టర్ రమ్య, నర్మద, కిరణ్‌మై, నితిన్, దీపిక, సూపర్‌వైజర్‌లు రత్నకుమారి, పుష్పలీల, అంగన్వాడి సూపర్‌వైజర్‌లు ఉష, పద్మావతి, సిస్టర్లు, అంగన్వాడి టీచర్లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలి



*కురవి,ఫిబ్రవరి29,ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలోని నూతన ఆశ్రమ పాఠశాల భవనానికి మౌళిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు కొలిపాక వీరేందర్ అన్నారు. గురువారం జూనియర్ అసిస్టెంట్ ప్రతాప్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవనం నిర్మించి సంవత్సరాలు గడుస్తున్నా నిరుపయోగంగానే ఉందన్నారు. ప్రస్తుతం అది శిథిలావస్థలో ఉందని తద్వారా పిల్లలు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. గత పాలకులు ఎవరు పట్టించుకోలేదని నూతన ప్రభుత్వంలోనైనా మరామత్తులు చేయించి మౌళిక వసతులు కల్పించాలని కోరారు. శరత్, వినయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# రాపర్తి యాదగిరి సేవలు మరువలేనివి

*మహబూబాబాద్,ఫిబ్రవరి29,ప్రభాతవార్త*



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు రాపర్తి యాదగిరి సేవలు మరువలేనివని నోపా అధ్యక్షుడు వై.కృష్ణప్రసాద్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన సంతాపసభలో ఆయన మాట్లాడుతూ రాపర్తి యాదగిరి స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొనడమే కాకుండా స్వాతంత్ర్య అనంతరం పీడిత ప్రజల కోసం ఎనలేని కృషిచేశారన్నారు. తాను నమ్మిన సిద్ధాంతో చివరి వరకు పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. రాష్ట్రపతి అవార్డు అందుకోవడం గర్వకారణం అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సతీమణి వెంకటమణి, దీపక్, బోస్ కాలినాద్, కోటయ్య, రమాదేవి, ఉదయశ్రీలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నోపా ప్రధాన కార్యదర్శి కొలిపాక మల్లయ్య, ఉపాధ్యక్షులు లింగంపల్లి దయానంద్, తొక్కలపల్లి వీరభద్రం, సమ్మెట రాజమౌళి, గద్దె రవి, రంగన్న, బుజ్జి, బిక్షపతి, న్యాయ వాది సీతారాములు, రామ చంద్రయ్య పాల్గొన్నారు.

-కాగా స్వతంత్ర్య సమర యోధుల వారసుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగు రమేష్ రాపర్తి యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాదగిరి సేవలను కొనియాడారు. ఆయన ఆశయా లను ముందుకు తీసుకపోవాలని సూచించారు. ఆయన వెంట నాయకులు ముత్తిలింగం తదితరులు ఉన్నారు.

# పేద ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యం

**పెద్దవూర, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:**

పేద ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి అన్నారు. గురవారం మండలంలోని లింగంపల్లి గ్రామంలోని ముదిరాజ్ కులస్తులు అయినటు వంటి నాశబోయిన వెంకమ్మ స్వర్గస్తులు అయ్యారు. నాకు సమాచారం అందిన వెంటనే కుటుంబానికి అండగా బుసిరెడ్డి ఫౌండేషన్ అంత్యక్రియలు అనంతరం భోజనాలు పంపించడం జరిగింది. ఆర్థికంగా ఇబ్బంది ఉన్న నిరుపేద కుటుంబానికి మన బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లప్పుడు అన్నదానం చేయడానికి సిద్ధంగా ఉంటుందని బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. సహాయం కోసం టోల్ ఫ్రీనెంబర్ 9581742356కు సంప్రదించవలసినదిగా కోరడమైనది. బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ అన్నదానం కోటిగోవుల దాన ఫలితంతో సమానమన్నారు. దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్న మనిషిని పూర్తిగా సంతృప్తి పరచేది ఒక్క అన్నదానం మాత్రమే భగవంతుడు ఇచ్చిన సంపదలో మనిషి బ్రతికి ఉన్నని రోజులు అహంబ్రహ్మాస్మి భావనతో నాలో



దైవత్వాన్ని అలవరుచ్చుకుని దానధర్మాలు చేస్తున్నాను అని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. నలుగురిని ఆదరిద్దాం అనే సదుద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

**పెద్దవూర, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:**

దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తిర్మలగిరి సాగర్ వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి అన్నారు. మండలంలోని తెప్పలమడుగు గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు పాల్గొన్న యడవెల్లి దిలీప్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పిలుపు మేరకు గురువారం తెప్పలమడుగు గ్రామానికి వచ్చి భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొనడం జరిగింది. అలాగే గుడి నిర్మాణానికి గ్రామ పెద్దలు అడగానే బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి రూ.50వేల విరాళం ప్రకటించడం జరిగింది. పూజారి శర్మ అంగరంగవైభవంగా పూజలు నిర్వహించడం జరిగింది. సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా చాలా ఘనంగా పూజలు నిర్వహించడం జరిగిందని దిలీప్‌రెడ్డి కొనియాడారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో కలసాని చంద్రశేఖర్‌యాదవ్, కోడుమూరి నారాయణరెడ్డి, గడ్డం సజ్జన్, ఉపసర్పంచ్ నాగరాజు, పల్లబోయిన నాగార్జున, వీరబోయిన



నాగయ్య, నడ్డి సత్యం, పల్లబోయిన మల్లేష్, పల్లబోయిన రమేష్, తరి పెద్దమల్లయ్య, కుంటిగొర్ల రాజశేఖర్, తరి రాంబాబు, ఆరూరి వెంకటయ్య, పల్లబోయిన రామలింగయ్య, వీరబోయిన శంకర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ ఉద్యోగాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

### ఉద్యమకారుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ

**తుంగతుర్తి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 83రోజులలోనే డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 11062పోస్టులను భర్తీ చేయడం నిరుద్యోగులకు శుభవార్త విషయమని ఉద్యమకారుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం ప్రత్యేకంగా మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి పాలన ప్రజాపాలనకు ప్రజా ప్రభుత్వానికి నిదర్శనం అని అన్నారు. పదేళ్ల పాలించిన గత ప్రభుత్వం నిరుద్యోగ యువతను విస్మరించడం బాధాకరమైన విషయం అని అన్నారు.



వరుస వివిధ ఉద్యోగాల నియమకాలతో యువతకు అండగా నిలిచిన సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ద్వారా జిల్లా కేంద్రాల్లో ఉచితంగా నిర్వహిస్తున్న స్టడీ సెంటర్లను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాత దరఖాస్తులు చెల్లుబాటులో ఉంటాయని, కొత్త డీఎస్సీ వాటిని పరిగణలోనికి తీసుకుంటామని విద్యాశాఖ తెలిపినట్లు పేర్కొన్నారు. నిరుద్యోగ యువకులు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తుంగతుర్తి మండలంలో అత్యధిక ఉద్యోగాలు పొందాలని కోరారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**మోత్కూర్,ప్రభాతవార్త:**

మోత్కూర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఈఓగా ఏ.రక్షిత, ఎంఈఓగా జి.వాత్సల్య, ప్రధానోపాధ్యాయులుగా బి.శ్రీలత, ఉపాధ్యాయులు మానస, రాఖేష్, లోకేష్, యశ్వంత్, చరణ్, అమృత్, మధు, అరవింద్, త్రిశాంత్, ప్రధానోపాధ్యాయులు ఆర్.రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అరుణాదేవి, లలిత, సౌజన్య, జ్యోతి, రజిత, త్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మీటింగ్

**మోత్కూర్,ప్రభాతవార్త:**

మోత్కూర్ మండలంలోని దాచారం గ్రామంలో ఆర్ఐ సుమన్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ పాల్గొన్నారు. వారితోపాటు మోత్కూర్ ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్ రెడ్డి, ఎస్సీ హాస్టల్ వార్డెన్ ప్రసన్న, పంచాయతీ సెక్రెటరీ శృతి, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## ప్రారంభమైన ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు

**వలిగొండ ప్రభాతవార్త:**

ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 135 మంది విద్యార్థులకు కానీ 133 మంది పరీక్షలు హాజరైయ్యారు. లోతుకుంట మోడల్ స్కూల్‌లోని పరీక్ష కేంద్రంలోని 173 మంది విద్యార్థులకు 169 మంది విద్యార్థులు హాజరైయ్యారు.

## ఉస్మానియా మసీద్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**హుజూర్‌నగర్‌రూరల్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ పట్టణంలోని ఉస్మానియా మసీద్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని డీసీసీ మాజీ ఉపాధ్యక్షులు షేక్. మన్సూర్ అలీ అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని మంత్రి ఉత్తమ్ క్యాంపు కార్యాలయంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని కలిసి ఉస్మానియా మసీద్‌కు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మన్సూర్ అలీ మాట్లాడుతూ ముస్లీం సోదరులకు రంజాన్ మాసం సమీపిస్తున్న సందర్భంగా వారు ఉపవాస దారులకు, నమాజీలకు, యాత్రికులకు ఎటువంటి అసౌకర్యాలు ఇబ్బందులు లేకుండా వక్ఫ్‌బోర్డు ద్వారా నిధులు మంజూరు చేసి ఉస్మానియా మసీద్‌లోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా మసీద్ కమిటీ మాజీ అధ్యక్షులు షేక్. బిక్కన్ సాబ్, రజాక్ బాబా, జలీల్, జానీమియా, తదితరులుపాల్గొన్నారు.

## గురుకుల డీగ్రీ లెక్చరర్గా ఎంపికైన సమీరున్నీసా

**హుజూర్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన షేక్. సమీరున్నీసా తెలంగాణ గురుకుల డిగ్రీ లెక్చరర్ పరీక్షలో ర్యాంకు సాధించి చరిత్ర అధ్యాపక పోస్ట్‌కు ఎంపికయ్యారు. గతంలో సమీరున్నీసా వీఆర్‌వో, పంచాయితీ సెక్రటరీ ఉద్యోగాలను సాధించారు. ఆమె సివిల్ సర్వీస్ ఉద్యోగం సాధించడం కోసం ప్రయత్నిస్తున్నారు. ఆమె తల్లి అశ్రపున్నిసా బేగం ఎక్సైజ్ సీఐగా కాకినాడ జిల్లా సామర్లకోటలో పనిచేస్తున్నారు. సమీరున్నీసా సోదరుడు రోహిత్ జానీ ఇండియన్ ఆర్మీలో పనిచేస్తున్నారు. గురుకుల డిగ్రీ లెక్చరర్ పోస్ట్ సాధించిన సమీరున్నీసాను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు అభినందించారు.

## ఓపెన్ ఐస్ సొసైటీ ద్వారా 50కేజీల బియ్యం అందజేత

**హుజూర్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన భూక్య నరసింహ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఓపెన్ ఐస్ సోసైటి వారు గురువారం భూక్య నరసింహకు 50కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఓపెన ఐస్ సోసైటీ సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడంలో తమ సోసైటీ ఎల్లపుడు ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటీ సభ్యులు సులువ చందు, కోడిమేల లక్ష్మణ్, వల్లపుదాసు కృష్ణ, మీసాల సంతోష్ కుమార్, యూసఫ్, దగ్గుపాటి బాబురావు, దగ్గుపాటి సుశీల తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పగిడిద్దరాజు తిరుగువారం పండుగ

## పగిడిద్దరాజు, సమ్మక్కలకు నాగవెల్లి వేడుక

*గంగారం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*

మండలంలోని పూనుగొండ్ల పగిడిద్దరాజు ఆలయం వద్ద గురువారం తిరుగువారం పండుగ ఘనంగా నిర్వహించారు. సమ్మక్క భర్త పగిడిద్దరాజు ఇక్కడ వెదురు చెట్టు రూపంలో భక్తులకు దర్శనమివ్వగా పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చి వేడుకను తిలకించారు. ఆదివాసీ సాంప్రదాయం ప్రకారం పూజారులు, ఆదివాసీలు తుడుం మోతల నృత్యాలు, శివసత్తుల పూనకాల మధ్య పగిడిద్దరాజు వనాన్ని గుడికి తరలించారు. మేడారం మహాజాతర అనంతరం పగిడిద్దరాజు తిరిగి పూనుగొండ్ల ఆలయానికి చేరుకోగా గురువారం తిరుగువారం జాతర వైభవంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ తిరుగువారం జాతర పెనక వంశీయుల ఆధ్వర్యంలో కొనసాగుతుంది. పగిడిద్దరాజును పూనుగొండ్ల సమీపంలోని దేవుని గుట్ట నుండి వెదురు రూపంలో తెచ్చేందుకు తరలి వెళ్లిన పూజారులు రహస్య పూజలు నిర్వహించారు. పగిడిద్దరాజును ఊరేగింపుగా గద్దెకు తరలిస్తున్న తరుణంలో భక్తులు పొర్లుదండాలు సమర్పించారు. నీళ్ల పోస్తూ స్వాగతం పలికారు. పగిడిద్దరాజును ఆలయంలో ప్రతిష్ఠించిన అనంతరం శాంతి పూజలు చేసారు. పగిడిద్దరాజుకు, సమ్మక్కకు నాగవెల్లి వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారులు బుచ్చిరాములు, సురేందర్, రాజేశ్వర్, పురుషోత్తం, వెంకన్న ప్రత్యేక పూజలు నిర్వహించారు.





# మట్టెవాడ ఎహెచ్ఎస్‌నుసందర్శించిన టిడబ్ల్యుడిడి

*గూడూరు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*

మండలంలోని మట్టెవాడ గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలను జిల్లా గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ మంకిడి ఎర్రయ్య గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌సి విద్యార్థులకు అమలు చేస్తున్న వంద రోజుల ప్రణాళికను పరిశీలించారు. ఆశ్రమ పాఠశాల నిర్వాహకులతో మాట్లాడి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. అనంతరం పాఠశాలకు చెందిన ఎస్ఎస్‌సి విద్యార్థులతో సమావేశమైన డిడి వార్షిక పరీక్షలకు సంబంధించి విద్యార్థులకు పలు సూచనలు చేసారు. ఎస్ఎస్‌సిలో నూరు శాతం ఫలితాలు సాధించాలని, ఇందుకు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కృషి చేయాలని కోరారు. సందర్శనలో భాగంగా పాఠశాల, హాస్టల్ రికార్డులను కూడా డిడి తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ దారం శ్రీనివాస్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఎఎన్ఎంలు భాధ్యతాయుతంగా పని చేయాలి

*గూడూరు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*

శాఖాపరంగా ఎఎన్ఎంలకు అప్పగించిన పనులను భాధ్యతాయుతంగా నిర్వహించాలని, శిక్షణ కార్యక్రమాల్లో నేర్చుకున్న అంశాల ద్వారా తమ వృత్తిలో నైపుణ్యాన్ని పెంచుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అంబరీష సూచించారు. మండలంలోని భూపతిపేట రైతు వేదిక భవనంలో గురువారం గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల పిహెచ్‌సిల పరిధిలోని 50 మంది ఎఎన్ఎంలకు ఆరోగ్య నిర్వహణ సమాచార వ్యవస్థపై నిర్వహించిన ఒకరోజు శిక్షణా శిబిరంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేసారు. ఎఎన్ఎంలు తమ ఉపకేంద్రాల పరిధిలో హెచ్ఎంఐఎస్ కింద ప్రతి రోజు చేసే కార్యక్రమాలను రికార్డులలో పొందుపరచాలన్నారు. ఇమ్యునైజేషన్, గర్భిణీ స్త్రీల నమోదు, బాలింతలు, సంరక్షణ, హెచ్ఐవి కేసుల నమోదు వంటి అన్ని జాతీయ కార్యక్రమాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఏరోజు చేసిన పనిని ఆరోజే ఖచ్చితంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఫలితాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి యమున, డిపిహెచ్ఎన్ మంగమ్మ, హెచ్ఇఓ లోక్యా, పిహెచ్ఎన్ కోమల, సూపర్‌వైజర్లు గణేష్, అరుణమ్మ, హేమలత, ట్రైనర్ రామకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# జాతరలో సేవలు అభినందనీయం

*కొత్తగూడ ఫిబ్రవరి 29 ప్రభాతవార్త*

మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతరలో పాల్గొని ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతం చేసిన అధికారులు, అనధికార సిబ్బంది కి ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ కృతజ్ఞతలు తెలుపుతుందని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పూనెం సందీప్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు ఒక కోటి యాభైలక్షలకు మించి వచ్చిన భక్తులకు ఏలాంటి హాని తలపెట్టకుండా,భక్తుల సౌకర్యవంతంగా దర్శనం చేసుకునేవిధంగా సేవలు అందించిన రాష్ట్ర మంత్రి డాక్టర్ దనసరి అనసూయసీతక్క తో పాటు జాతరలో విధులు నిర్వహించిన వివిధ జిల్లాల కలెక్టర్లు , ఎస్పీలు ,డీఎస్పీలు ,సిఐలు,ఎస్సైలు,ఎండోమెంట్ శాఖ సిబ్బంది, అటవిశాఖ సిబ్బంది,విధ్యుత్ శాఖ సిబ్బంది, నీటి పారుదల శాఖ సిబ్బంది,ఎక్సైజ్ శాఖ సిబ్బందితో పాటు ఆరోగ్యశాఖ సిబ్బంది, ఐటిడిఏ పిఓ సిబ్బంది అందరికి ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ కృతజ్ఞతలు తెలుపుతుందని అన్నారు.అలాగే ఆదివాసీ ఇలవేల్పు అయిన సమ్మక్క సారమ్మ జాతరను జాతర ప్రాశస్త్యాన్ని దేశం నలుమూలల తెలియపర్చిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతే కాకుండా పగిడిద్దరాజు, గోవిందరాజు, సారమ్మ, సమ్మక్క,పూజారులకు,భక్తులకు కమ్యునికేషన్ అందించిన అన్ని సెల్ టవర్ల సిబ్బందికి మరి ముఖ్యంగా మామాటను గౌరవించి సంపూర్ణసేవలు అందించిన మా తుడుందెబ్బ కార్యకర్తలకు,ప్రభుత్వ అన్ని శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర్క యాదగిరి, కొత్తగూడ,గంగారం మండలాల అధ్యక్ష కార్యదర్శులు పూనెం సందీప్, మల్లెల సారయ్య, వెంకటరత్నం, ఇర్ప రవి,వట్టం శ్రీనుబాబు,తదితరులు పాల్గొన్నారు.



# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# పాముకాటుకు గురై మృతి

*గూడూరు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*



మండలంలోని గోవిందాపురం గ్రామానికి చెందిన ఓర్సు వీరస్వామి (43) పాముకాటుకు గురై మృతి చెందాడు. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఉపాధి రీత్యా వీరస్వామి తన కుటుంబంతో కరీంనగర్‌లో జీవనం కొనసాగిస్తుండగా నాలుగు రోజుల క్రితం తల్లికి ఆరోగ్యం బాగా లేదని తెలిసి చూసి వెళ్లేందుకు గోవిందాపురంలోని ఇంటికి చేరుకున్నాడు. కాగా ఈనెల 28 రాత్రి మూత్ర విసర్జన కోసం ఇంటిలోని బయటకు వచ్చిన వీరస్వామి తనను ఏదో కుట్టినట్లు అనిపించిందని తల్లికి చెప్పి పడుకోగా అదే రాత్రి మృతి చెందాడు. నోటిలో నుండి నురగలు వచ్చి చనిపోయి ఉండడంతో వీరస్వామి పాము కాటుకు గురై మృతి చెందినట్లు గుర్తించారు. కాగా మృతుడి భార్య ఉపేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సిహెచ్ నగేష్ తెలిపారు.

# గొల్లకుర్మలకు గొర్రెలను పంపిణీ చేయాలి

*కేసముద్రం రూరల్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త*



నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం గొల్లకుర్మలకు గొర్రెలను పంపిణీ చేయాలని మండలంలోని ఉప్పరపల్లి గొర్రెల,మేకల పెంపకందారుల సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం స్థానిక బాలవికాస వాటర్‌ప్లాంట్ సెంటర్‌లో సంఘం ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా గొర్రెలు మేపుకోవడానికి 10ఎకరాల భూమిని కేటాయించాలని దీంతో పాటు ఎస్సారెస్పి కాలువలకు ఉన్న చెట్లను మేపుకునే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కంచ వెంకన్న, మెండే వెంకన్న, రాజబోయిన యాదగిరి, కంచ వీరయ్య, యాకస్వామి, వీరబోయిన రవి, రాజబోయిన నరేష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి 9 వరకు ధరణి దరఖాస్తులు పరిష్కరించాలి

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



ధరణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. గురువారం ధరిణి, మ్యూటేషన్, భూముల ప్రజావాణీ ఫిర్యాదుల పరిష్కారంపై కలెక్టరేట్‌లో తహశీల్దార్‌లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..మ్యూటేషన్ ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. మ్యూటేషన్ దరఖాస్తులు క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని చెప్పారు. ఏకారణం చేత దరఖాస్తు తిరస్కరిస్తున్నామో వివరాలను దరఖాస్తు దారునికి తెలియపరుచాలని చెప్పారు. విచారణ ప్రక్రియలో అభ్యంతరాలు తెలిపిన వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని చెప్పారు. మ్యూటేషన్ చేయుటలో మరణించిన వ్యక్తి ధృవీకరణ, కుటుంబసభ్యుల వాంగ్మూలం తీసుకోవాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో విచారణకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, నాయబ్ తాసీల్దార్‌లు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌ల సేవలు వినియోగించుకోవాలని చెప్పారు. విచారణ జరిపిన అధికారుల వివరాలను నమోదు చేయాలని చెప్పారు. ఏదేని అభ్యంతరాలు వస్తే తన దృష్టికి తేవాలని చెప్పారు. ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ధరణి దరఖాస్తులు మార్చి 9వ తేదీ నాటికి పూర్తి చేయాలని తాసీల్దార్‌లను ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని మండలాల తహశీల్దార్‌లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు సిద్దంగా ఉండాలి

### -జిల్లా ఎస్పి సంగ్రామ్ సింగ్‌జి పాటిల్

మహబూబాబాద్,ఫిబ్రవరి29,ప్రభాతవార్త



రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పోలీస్ అధికారులు సిద్దంగా ఉండాలని జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్ అన్నారు. నెలవారి నేర సమీక్షా సమావేశంలో భాగంగా గురువారం టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తిచేసి నేరస్థులను న్యాయస్థానం ముందు హాజరు పరుచాలన్నారు. ప్రతి కేసు పరిష్కారంలో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలన్నారు. నేరాల నియంత్రణకు సహకరించే సిసి కెమెరాలు ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసేవిధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చిన నాటి నుండి ఎన్నికల కమిషన్ ఆధీనంలో విధులు నిర్వహించాలన్నారు. సిబ్బంది ఎవరు కూడా విధి నిర్వహణలో అలసత్వం వహించరాదన్నారు. జిల్లాల సరిహద్దు చెక్‌పోస్టులతో పాటు తమతమ ఏరియాలలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టి ఎలాంటి అక్రమ రవాణకు తావులేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో అధనేపు ఎస్పి జోగుల చెన్నయ్య, ట్రైనీ ఐపిఎస్ పండరి చేతన్, డిఎస్పిలు తిరుపతిరావు, సురేష్, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మార్చి 1న ఛలో మేడిగడ్డను జయప్రదం చేద్దాం

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



కాళేశ్వరంపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పు కొట్టడానికి ప్రజలకు వాస్తవాలను వివరించడానికి మార్చి 1న ఛలో మేడిగడ్డకు బిఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చింది. పార్టీకి చెందిన ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు జడ్పిచైర్మన్లు, డీసీసీబీ చైర్మన్లు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో తెలంగాణ భవన్ నుండి కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగం అయిన మేడిగడ్డకు బయలుదేరుతారన్నారు. ఛలో మేడిగడ్డను జయప్రదం చేయడానికి ఏర్పాట్లును సమీక్షించడానికి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఛలో మేడిగడ్డ కార్యక్రమం ఉమ్మడి వరంగల్ జిల్లా జనగామ నుండి భూపాలపల్లి వరకు కొనసాగు తుందన్నారు. జనగామ, ఘనపూర్, వరంగల్ బైపాస్, గుడెప్పాడు, రకాల, భూపాలపల్లి మీదుగా కొన సాగుతుందని, దారి పొడువను భద్రత ఏర్పాట్లు చెయ్యాలని, బారాస ప్రతినిధుల బృందం సిపిని కలిసి విజ్ఞప్తి చేశారు. తెలిసి తెలియక మాట్లాడుతున్న కాంగ్రెస్ వాళ్లకు మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు సమగ్ర స్వరూపాన్ని ప్రజలకు అర్థమయ్యేలా సజీవంగా చూపెడుతాం. కాళేశ్వరం అంటే మేడిగడ్డ మాత్రమే కాదు. మూడు బ్యారేజ్‌ల సమాహారం. కాళేశ్వరం అంటే 15 రిజర్వాయర్లు, 21 పంప్‌హౌస్‌లు, 203 కిలో మటర్ల సొరంగాలు, 1531 కిలో మీటర్ల ప్రవాహ కాలువలు, కాళేశ్వరం అంటే 141 టీఎంసీల స్టోరైజ్ కెపాసిటీ... 240 టీఎంసీల వినియోగం. వీటన్నింటి సమగ్ర స్వరూపమే కాళేశ్వరం ప్రాజెక్టు అని తెలిపారు. ఈ సమావేశంలో శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్, ఎంపి పసునూరి దయాకర్, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వరంగల్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేషన, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి, వరంగల్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, జడ్పిచైర్మన్లు సుధీర్‌కుమార్, గండ్ర జ్యోతి, మాజీ రాష్ట్ర రైతు రుణవిమోచన సమితి కార్పొరేషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, రాష్ట్ర నాయకులు భారత్‌కుమార్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ చూపిన మార్గం అనుసరించాలి

### పంచాయతీ రాజ్ శాఖా మంత్రి డా. సీతక్క

ములుగు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :

సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంను అనుసరించాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ వారి 285 జయంతి ముగింపు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ గొప్ప సంఘ సంస్కర్తని, ఆయన చేసిన బోధనలు ఎంతో గొప్పవని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని సీతక్క తెలిపారు. సేవాలాల్ మహారాజ్ భవని నిర్మాణం కోసం గతంలో కేటాయించిన స్థల పరిశీలన చేసి 15 రోజుల్లో శంకుస్థాపన చేయించుటకు కృషిచేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ మాట్లాడుతూ సేవా లాల్ బంజారా జాతి అభివృద్ధికి, వారి అభివృద్ధికి 22 సూత్రాలను అందించారని అన్నారు. మాజీ ఎంపీ అజ్మీర సీతారాంనాయక్ మాట్లాడుతూ సేవా లాల్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలని తెలిపారు. గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మాట్లా డుతూ బంజారా జాతికి సేవాలాల్ చూపిన విధంగా బంజార సంస్కృ తిని కాపాడు కోవాలని పేర్కొన్నారు.



# నీటిఎద్దడి లేకుండా ముందస్థు ప్రణాళిక రూపొందించాలి

మొదటి పేజి తరువాయి :



రానున్న వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి లేకుండా ముందస్థు ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని బోర్ల పనితీరుపై నివేదికలు ఇవ్వాలని మరామత్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాలలోని త్రాగునీటి వనరులను తక్షణమే పునరుద్దరించాలన్నారు. ప్రైవేట్ బావులను గుర్తించి త్రాగునీటికి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. పైప్‌లైన్లను పర్య వేక్షించాలని, లీకేజిలు గుర్తించి నీరు వృధా కాకుండా మరామత్తు చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్, జెడ్పిసీఈవో రమాదేవి, సిపిఓ సుబ్బారావు, ఇరిగేషన్ ఈఈ సమ్మిరెడ్డి, మున్సిపల్ కమిషనర్‌లు పాల్గొన్నారు.

# పట్టభద్రులు తమ ఓటుహక్కు నమోదు సరిచూసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్

ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :



పట్టభద్రులు తమ ఓటుహక్కు నమోదు సరిచూసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. గురు వారం పట్టభద్ర ఓటర్ల ముసా యిదా జాబితా ప్రచురణ చేయడం జరిగిందని, ఈ జాబితాలో జనగామ జిల్లాలో పురుషులు 13,991, స్త్రీలు 7878, థర్డ్‌జెండర్ ఒకరు మొత్తం 21,870మంది పట్ట భద్రులు ఓటరుగా నమోదైనారని, జన గామ జిల్లాలోని పట్ట భద్రులు తమ ఓటుహక్కు నమోదును సరిచూసుకోవాలని, అర్హులైన పట్టభద్ర ఓటర్లు మార్చి 14లోపు ఫారం 18ద్వారా ఆన్‌లైన్ లేదా సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చుని, అర్హత కలిగిన వారు జాబితాలో నమోదైనచో అభ్యంతరాలు తెలుపాలని కలెక్టర్ తెలిపారు.

# మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన రిటైర్డ్ ఉద్యోగులు

ప్రభాతవార్త, వరంగల్ :

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)ను గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకత్వం మర్యాదపూర్వకంగా కలిసి మెమోరాండంను అందజేశారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు జీ.దామో దర్‌రెడ్డి మాట్లాడుతూ .. విశ్రాంత ఉద్యోగులకు వారి మూల పెన్షన్ నుండి 1 శాతం సొమ్ము మినహాయించి పూర్తి స్థాయిలో వైద్యసదుపాయం కలిగించుటకు మొదటి పీఆర్సీ సూచించిన విధంగా గత ప్రభుత్వం జీవో.ఎస్.నెం.186 డీటీడీ. 2023 అక్టోబర్ 8న ఉత్తర్వులు విడుదల చేసిందని, కాని విధి విధానాలు, ట్రస్ట్ సీఈవోను, సభ్యులను నియమించినందున అమలుకు నోటుకోలేదని, సతర్వమే ఈహెచ్ఎస్ ట్రస్ట్ సీఈవోను నియమించి పెన్షనర్లకు వైద్యసౌకర్యం పొందు పరు చుటకు తగు చర్యలు తీసుకో వాల్సిందిగా విజ్ఞప్తి చేశామని, రాష్ట్ర పెన్షనర్లలో 85 శాతం పెన్షనర్లకు ప్రతి నిథ్యం వహిస్తున్న మా సంఘ ప్రతి నిధులు ఇద్దరిని ట్రస్ట్ సభ్యు లుగా నియమించాలని తదితర విన్నపాలని వినతి పత్రంలో పొందు పరిచి నట్లు తెలియ జేశారు. మంత్రిని కలిసిన వారిలో జనరల్ సెక్రటరి సీ.చంద్రశేఖర్, ట్రెజరర్ ఏ.గంగారెడ్డి ఉన్నారు.

